ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -16 పేజీలు - 08 వెల - 06/-
సోమవారం 28 ఏప్రిల్ 2025

# విధ్వంసం నుంచి వికాసం వైపు



## 'నా రాజధాని అమరావతి' అని ప్రతి పౌరుడూ చెప్పుకోవాలి: సీఎం చంద్రబాబు
## ప్రధాని సభ ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష

అమరావతి రాష్ట్ర ఆత్మగౌరవం
కుట్రలతో ప్రజా రాజధాని స్వప్నాన్ని చెరిపేయలేరు
మే 2 రాష్ట్ర చరిత్రలోనే గొప్ప మలుపు కానుంది
అమరావతి సంపద సృష్టి కేంద్రంగా మారుతుంది
అన్ని వర్గాలకూ ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది

**అమరావతి, ఏప్రిల్ 27, (రిపబ్లిక్ న్యూస్):** నిన్నటి విధ్వంసం నుంచి రేపటి వికాసం వైపు రాజధాని ప్రయాణం సాగనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. మే 2న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభ కార్యక్రమంపై చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రులు, ఉన్నతాధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. బహిరంగ సభ, భద్రతా ఏర్పాట్లపై ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..



మిగతా 2లో

# ఉగ్రదాడి దోషులను వదిలిపెట్టం

## మన్ కీ బాత్' లో నరేంద్ర మోదీ



- పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని మోదీ తీవ్ర స్పందన
- దాడికి పాల్పడిన వారికి, కుట్రదారులకు కఠిన శిక్ష తప్పదని హెచ్చరిక
- బాధితుల కు తప్పక న్యాయం చేస్తామని హామీ
- కశ్మీర్‌లో అభివృద్ధిని చూసి శత్రువులు కుట్ర పన్నారు
- ఉగ్రవాదంపై పోరులో దేశ ఐక్యతే కీలకమని మోదీ ఉద్ఘాటన

2లో

# లిక్కర్ స్కాం వెనక బిగ్ బాస్ ఎవరు ?



2లో

# టిప్పర్‌తో ఢీకొట్టి కొడవళ్లతో నరికి

## ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షుడి దారుణ హత్య

- గుంతకల్లు నుంచి చిప్పగిరికి కారులో వెళ్తుండగా లక్ష్మీనారాయణపై దాడి
- కుమారుడు, బంధువుకూ గాయాలు.. గుంతకల్లు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స
- టీడీపీ నేత శ్రీరాములు దంపతుల హత్య కేసులో లక్ష్మీనారాయణ నిందితుడు
- ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ ఆలూరు ఇన్‌చార్జి కూడా..

**గుంతకల్లు/కర్నూలు, ఏప్రిల్ 27, (రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ (60) ఆదివారం దారుణ హత్యకు గురయ్యారు. అనంతపురం జిల్లా గుంతకల్లు శివారులో దుండగులు టిప్పర్‌తో ఢీకొట్టి, వేట కొడవళ్లతో నరికి చంపారు.



మిగతా 2లో

## షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ భూ కేటాయింపులపై
# సమగ్ర విచారణ

- ఆదేశించిన పవన్ కల్యాణ్
- వైసీపీ హయాంలో షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్‌కు అటవీ భూముల కేటాయింపు
- సత్వరమే నివేదిక ఇవ్వాలని ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- 49.8 ఎకరాలను షిర్డిసాయి సంస్థకు

షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి చెందిన భూములు శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వస్తాయని వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు పీసీసీఎఫ్‌కు ఆదేశాలిస్తూ విచారణ చేసి సత్వరమే నివేదిక అందజేయాలని సూచించారు.



మిగతా 2లో

# తెలంగాణ నూతన సీఎస్ గా కె.రామకృష్ణారావు

- ప్రస్తుత సీఎస్ శాంతికుమారి పదవీకాలం ఏప్రిల్ 30తో ముగింపు
- ముందుగానే నూతన సీఎస్ నియామక ప్రక్రియ పూర్తి చేసిన తెలంగాణ సర్కారు
- కె.రామకృష్ణారావు 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి

**ఏప్రిల్ 27, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి కె.రామకృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర పరిపాలనలో అత్యంత కీలకమైన సీఎస్ పదవికి రామకృష్ణారావును ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకుంది.ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మిగతాది 2లో...



# కేసీఆర్ మనసు విషంతో నిండింది

## ఎల్కతుర్తిలో కేసీఆర్ ప్రసంగంపై కాంగ్రెస్ మంత్రుల ఫైర్

- మంత్రులు పొంగులేటి, సీతక్క జూపల్లి, పొన్నం తీవ్ర విమర్శలు
- కేసీఆర్ మనసు విషంతో నిండిందని, కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరించారన్న పొంగులేటి
- రాష్ట్ర అప్పులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపణ
- అధికారం పోయిన అక్కసుతోనే కేసీఆర్ విమర్శలు చేస్తున్నారన్న మంత్రి సీతక్క
- కేసీఆర్‌లో ఇంకా గర్వం తగ్గలేదన్న జూపల్లి



## అప్పుడూ.. ఇప్పుడూ తెలంగాణకు
# విలన్ కాంగ్రెస్సే..!

## రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం



- కాంగ్రెస్ పాలన చూస్తుంటే బాధేస్తోంది..
- మంచిగున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారు
- నంబర్-1 నుంచి 14వ స్థానానికి దిగజార్చారు..
- అంతటా కరెంటు కోతలు.. సాగునీరు లేదు
- తెలంగాణ రైతాంగం మళ్లీ దోపిడీకి గురవుతోంది
- అప్పుడూ.. ఇప్పుడూ తెలంగాణకు నం.1 విలన్ కాంగ్రెస్సే
- భూముల అమ్మకం తప్పుకాదు.. అవసరమైతేనే అమ్మాలి
- 11 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ 11రూపాయలైనా ఇచ్చిందా?
- కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను వెంటనే ఆపాలి
- సర్కార్‌ను మేమెందుకు పడగొడ్తం.. ప్రజలే చూసుకుంటరు
- రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం

ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్

5లో

# టిప్పర్‌తో ఢీకొట్టి కొడవళ్లతో నరికి

(మొదటి పేజీ తరువాయి)

కర్నూలు జిల్లా చిప్పగిరికి చెందిన ఆయన.. ఆదివారం ఉదయం తన కుమారుడు వినోద్‌కుమార్, సమీప బంధువు గోవిందుతో కలిసి గుంతకల్లుకు వచ్చారు. అనంతరం వారు మధ్యాహ్నం ఇన్నోవా వాహనంలో చిప్పగిరికి బయల్దేరారు. గుంతకల్లు-ఆలూరు రహదారిలో పట్టణ శివారులోని రైలు వంతెన సమీపాన స్పీడ్ బ్రేకర్ వద్ద ఇన్నోవాను ఆగంతకులు టిప్పర్‌తో ఎదురుగా వచ్చి ఢీకొట్టారు.ఆ వెంటనే లక్ష్మీనారాయణను బయటకు లాగి, వేటకొడవళ్లతో ఆయన తల, వీపు మీద నరికారు. తర్వాత కారులో పరారయ్యారు. లక్ష్మీనారాయణ వాహనం ముందుభాగం నుజ్జునుజ్జయింది. స్థానికులు వెంటనే ఆయన్ను, వినోద్‌కుమార్, గోవిందును గుంతకల్లు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి లక్ష్మీనారాయణ అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. గాయపడిన వినోద్‌కుమార్, గోవిందు మాట్లాడుతూ.. తమ వాహనాన్ని టిప్పర్‌తో ఢీకొట్టి దాదాపు 8 మంది కొడవళ్లతో లక్ష్మీనారాయణను విచక్షణరహితంగా నరికారని తెలిపారు. డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు మనోహర్, మస్తాన్ హత్యాస్థలాన్ని పరిశీలించారు. లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గుంతకల్లు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా.. లక్ష్మీనారాయణకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన 2006లో టీడీపీ నాయకుడు, కర్నూలు జిల్లా సహకార బ్యాంకు మాజీ చైర్మన్ వైకుంఠం శ్రీరాములు, ఆయన భార్య శకుంతల హత్య కేసులో నిందితుడి(ఏ-7)గా ఉన్నారు. ఈ కేసును న్యాయస్థానం కొట్టివేసింది

## తెలంగాణ నూతన సీఎస్ గా కె.రామకృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఆమె పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం ముందుగానే కొత్త సీఎస్ నియామక ప్రక్రియను పూర్తి చేసింది. శాంతి కుమారి స్థానంలో కె.రామకృష్ణారావు బాధ్యతలు చేపట్టనున్నారు.

1991 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన రామకృష్ణారావు, ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సుదీర్ఘ పాలనా అనుభవం కలిగిన ఆయన, గతంలో పలు ముఖ్యమైన శాఖల్లో పనిచేశారు. ఆర్థిక శాఖలో ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం, ఇప్పుడు అత్యున్నత పరిపాలనా పదవి అయిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బాధ్యతలను అప్పగించింది. త్వరలోనే ఆయన నూతన పదవిలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

# కేసీఆర్ మనసు విషంతో నిండింది

## ఎల్కతుర్తిలో కేసీఆర్ ప్రసంగంపై కాంగ్రెస్ మంత్రుల ఫైర్



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ రజతోత్సవ సభలో చేసిన ప్రసంగంపై రాష్ట్ర మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని, ఆయన ప్రసంగంలో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపించడం తప్ప మరేమీ లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి పొంగులేటి నేడు హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు.కేసీఆర్ ప్రసంగంలో మంచి సలహాలు, సూచనలు ఉంటాయని ఆశించామని, కానీ కడుపంతా విషం నింపుకొని మాట్లాడటం బాధ కలిగించిందని పొంగులేటి అన్నారు. “తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తారా? రెండుసార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. గత సీఎం పాలన వల్లే ధనిక రాష్ట్రం అప్పుల పాలైంది. అయినా మేము ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం” అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జరిగిన ఐదారు అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ కేవలం రెండుసార్లే హాజరయ్యారని, అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా వెళ్లలేదని విమర్శించారు. “కేసీఆర్ దొరలా పరిపాలిస్తే, మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలనను తట్టుకోలేకే కేసీఆర్ విషం కక్కుతున్నారు” అని పొంగులేటి మండిపడ్డారు.గతంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్, తానే 150 ఎకరాల్లో వరి పండించారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టిందని, సర్పంచులకు తమ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని కేసీఆర్ అనడం హాస్యాస్పదమని, తమ ప్రభుత్వం వచ్చాక ఇంకా సర్పంచ్ ఎన్నికలే జరగలేదని, వారు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభకు ఆటంకాలు సృష్టించామన్న ఆరోపణలను ఖండించారు. తాము అడ్డుకుంటే సభ జరిగేదా అని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆస్తులు అమ్ముతున్నామన్న ఆరోపణల్లో నిజం లేదని, ధరణి పోర్టల్ లో జరిగిన కుంభకోణాల గురించి, ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం గురించి కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విఫలమైందని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చినా దాని గురించి ప్రస్తావించకపోవడం విడ్డూరమన్నారు. ఏ అంశంపైనైనా అసెంబ్లీలో చర్చకు సిద్ధమని, కేసీఆర్ తేదీ చెప్పాలని సవాల్ విసిరారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ నేతకు ఇవ్వాలని, దళితుడికి కనీసం ప్రతిపక్ష నేత హోదా అయినా ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ పగటి కలలు కంటున్నారని, మళ్లీ సీఎం అవుతాననే భ్రమలో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని పొంగులేటి అన్నారు.ప్రజలు ఓడించినా కేసీఆర్‌లో గర్వం ఇంకా తగ్గలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. పార్టీ వేదికపై కేసీఆర్ తప్ప మరెవరూ మాట్లాడకపోవడం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. భారాస నేతలు నిజాయితీపరులైతే పార్టీ ఖాతాలో వేల కోట్లు ఎలా ఉన్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ అవకాశవాదిలా మాట్లాడారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని గతంలో అన్న కేసీఆర్, ఇవాళ ఆమెను విలన్‌గా చిత్రీకరించడం అవకాశవాదమని అన్నారు.అధికారం పోయిందనే అక్కసుతోనే కేసీఆర్ మాట్లాడుతున్నారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. అధికారం పోయాక కుటుంబంలో వస్తున్న చీలికలపైనే కేసీఆర్ బాధపడుతున్నారు తప్ప ప్రజల గురించి కాదని అన్నారు. తమ ప్రభుత్వం 15 నెలల్లో 59 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే అవమానిస్తున్నారని, గతంలో పోలీసు వ్యవస్థను కేసీఆర్ అంత దారుణంగా ఎవరూ వాడుకోలేదని ఆరోపించారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపు

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వం అమరావతిని దెబ్బతీయాలని అనేక కుట్రలు, దాడులు చేసిందని.. అయితే అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజల అభిలాష మేరకు ప్రారంభమైన అమరావతి అనేక సవాళ్లను, కష్టాలను ఎదుర్కొని నిలబడిందని అన్నారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పనులు మళ్లీ ప్రారంభమవుతున్నాయని, ఆ రోజు రాష్ట్ర చరిత్రలో గొప్ప మలుపు కానుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 10 నెలల్లో గత ప్రభుత్వం కారణంగా తలెత్తిన అన్ని సవాళ్లను పరిష్కరించి, నిలిచిపోయిన రాజధాని పనులను మళ్లీ పట్టాలెక్కిస్తున్నామని తెలిపారు. అమరావతి అనేది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవం, ఆకాంక్ష, సెంటిమెంట్ అని.. దీన్ని ఎవరూ దెబ్బతీయలేరని సీఎం అన్నారు. అమరావతి సంపద సృష్టి కేంద్రంగా.. అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాంతంగా మారుతుందన్నారు.

కుట్రలకు, కుతంత్రాలకు ప్రజారాజధాని బలికాబోదని, ఆంధ్రుల రాజధాని స్వప్నాన్ని ఎవరూ చెరిపివేయలేరని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయాన్ని దేశమంతా గుర్తించేలా రాజధాని పనులను స్వయంగా ప్రధాని చేతుల మీదుగా పునఃప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా.. వేడుకగా నిర్వహించాలని, రాష్ట్రంలో ప్రతి పౌరుడు ‘నాది ఆంధ్రప్రదేశ్.. నా రాజధాని అమరావతి’ అని చెప్పుకొనేలా అమరావతి నిర్మాణం జరుగుతుందని అన్నారు. ప్రధాని కూడా రాజధాని నిర్మాణంపై ఆసక్తితో ఉన్నారని, మొన్న జరిగిన ఢిల్లీ భేటీలో పలు సూచనలు చేశారని సీఎం పేర్కొన్నారు.

**ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు**

ప్రధాని సభ ఏర్పాట్లపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చూడాలని, ఎండల తీవ్రత దృష్ట్యా దూర ప్రాంతాల నుంచి సభకు వచ్చే వారికి తాగునీరు, ఆహారం అందించాలని సీఎం సూచించారు. భద్రతాపరంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా రాజధాని గ్రామాల ప్రజలకు ఈ కార్యక్రమంలో ఎక్కువ భాగస్వామ్యం ఉంటుందని, వారంతా సభకు రావాలని భావిస్తారని, వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. సమీక్షలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, నారాయణ, నాదెండ్ల మనోహర్, సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు, డీజీపీ హరీషకుమార్ గుప్తా, గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**15 నిమిషాలు రోడ్డు షో.. గంట పాటు సభ**

ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రధాని గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో 3.30 గంటలకు అమరావతిలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రధాన వేదిక వరకు 1.2 కి.మీ. రోడ్డు షోలో పాల్గొంటారు. ఈ రోడ్డు షో 15 నిమిషాలపాటు సాగుతుంది. ఆ తర్వాత అమరావతి విశేషాలతో ఏర్పాటు చేసిన పెవిలియన్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు బహిరంగ సభ జరగనుంది. ఈ పర్యటనలో ప్రధాని సుమారు రూ.లక్ష కోట్ల విలువైన రాజధాని పనులకు శంకుస్థాపన చేస్తారు. 5.10 గంటలకు బయలుదేరి గన్నవరం చేరుకుని అక్కడి నుంచి ఢిల్లీ వెళ్తారు. కాగా, బహిరంగ సభ వద్ద మూడు వేదికలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒక వేదికపై ప్రధానితోసహా సీఎం, డిప్యూటీ సీఎంతోపాటు మొత్తం 20 మంది ఆశీనులవుతారు. మరో వేదికపై 100 మంది ప్రజాప్రతినిధులు కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మరో వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు రాజధానికి భూములు ఇచ్చిన 30 మంది రైతులు కూర్చోనున్నారు

# ఉగ్రదాడి దోషులను వదిలిపెట్టం

## మన్ కీ బాత్’ లో నరేంద్ర మోదీ

**, ఏప్రిల్ 27, (రిపబ్లిక్ న్యూస్):** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ అమానవీయ చర్యకు పాల్పడిన ఉగ్రవాదులకు, దీని వెనుకున్న కుట్రదారులకు అత్యంత కఠినమైన శిక్ష తప్పదని ఆయన గట్టిగా హెచ్చరించారు. బాధితుల కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రధాని భరోసా ఇచ్చారు. ఆదివారం తన నెలవారీ రేడియో కార్యక్రమం ‘మన్ కీ బాత్’ 121వ ఎపిసోడ్‌లో జాతినుద్దేశించి ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడినీ కలచివేసిందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. “ఈరోజు మీతో నా మనసులోని మాట పంచుకుంటున్న వేళ, నా హృదయం తీవ్ర వేదనతో నిండి ఉంది. పహల్గామ్ ఉగ్రదాడి ప్రతి పౌరుడి హృదయాన్ని గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందిన వారైనా, ఏ భాష మాట్లాడే వారైనా, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు” అని మోదీ తెలిపారు.



ఉగ్రవాద దాడి చిత్రాలను చూసిన తర్వాత ప్రతి భారతీయుడు ఆగ్రహంతో రగిలిపోతున్నాడని తాను అర్థం చేసుకోగలనని ప్రధాని అన్నారు. “ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారి నిరాశకు, పిరికితనానికి పహల్గామ్ దాడి అద్దం పడుతోంది” అని ఆయన పేర్కొన్నారు.

కశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొంటున్న తరుణంలో, పాఠశాలలు, కళాశాలలు తిరిగి కళకళలాడుతున్న వేళ, అభివృద్ధి పనులు ఊపందుకున్న సమయంలో, ప్రజాస్వామ్యం బలపడుతున్నప్పుడు, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతున్నప్పుడు, యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నప్పుడు.. దేశ శత్రువులకు, జమ్మూకశ్మీర్ శత్రువులకు ఇదంతా నచ్చలేదని ప్రధాని విమర్శించారు. “కశ్మీర్‌ను మళ్లీ నాశనం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఉగ్రవాదులు, వారి యజమానులు ఇంత పెద్ద కుట్ర పన్నారు” అని మోదీ ఆరోపించారు.ఉగ్రవాదంపై జరుగుతున్న ఈ యుద్ధంలో 140 కోట్ల మంది భారతీయుల ఐక్యతే దేశానికి అతిపెద్ద బలమని ప్రధాని నొక్కిచెప్పారు. “ఈ ఐక్యతే ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరాటానికి ఆధారం. ఈ సవాలును ఎదుర్కోవడానికి మన సంకల్పాన్ని మరింత బలోపేతం చేసుకోవాలి. ఒక దేశంగా మనం బలమైన సంకల్ప శక్తిని ప్రదర్శించాలి. ఈ ఉగ్రదాడి తర్వాత యావత్ దేశం ఒకే గొంతుకతో మాట్లాడుతున్న విషయాన్ని నేడు ప్రపంచం గమనిస్తోంది” అని ఆయన అన్నారు.

ఈ దాడి ఘటనపై ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సంతాప సందేశాలను ప్రధాని ప్రస్తావించారు. “భారతీయులమైన మనం అనుభవిస్తున్న ఆగ్రహాన్నే యావత్ ప్రపంచం కూడా అనుభవిస్తోంది. ఉగ్రదాడి తర్వాత ప్రపంచవ్యాప్తంగా సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచ నాయకుల నుంచి నాకు ఫోన్ కాల్స్, సందేశాలు అందాయి. వారంతా ఈ ఘోరమైన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఉగ్రవాదంపై మన పోరాటంలో 140 కోట్ల మంది భారతీయులతో యావత్ ప్రపంచం నిలుస్తోంది” అని మోదీ వివరించారు.

“బాధిత కుటుంబాలకు నేను మరోసారి హామీ ఇస్తున్నాను, మీకు న్యాయం జరుగుతుంది. కచ్చితంగా న్యాయం జరుగుతుంది. ఈ దాడికి పాల్పడిన వారు, కుట్రదారులు అత్యంత కఠినమైన ప్రతిస్పందనను ఎదుర్కోవాల్సి ఉంటుంది” అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు.

# షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ భూ కేటాయింపులపై సమగ్ర విచారణ

(మొదటి పేజీ తరువాయి)

షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి చెందిన భూములు శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వస్తాయని వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు పీసీసీఎఫ్‌కు ఆదేశాలిస్తూ విచారణ చేసి సత్వరమే నివేదిక అందజేయాలని సూచించారు.

షిర్డిసాయి కంపెనీకి కేటాయించిన భూముల్లో అటవీ భూముల క్రమబద్ధీకరణ చట్టం 1980 నిబంధనలు పూర్తిగా విస్మరించారని, అటవీ చట్టాలను ఉల్లంఘించి కేటాయింపులు జరిపారని వచ్చిన మీడియా కథనాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించి అధికారులతో సమీక్షించారు. భూ కేటాయింపులు, సంబంధిత వివరాలు నివేదిక రూపంలో అందజేయాలని, కేటాయింపుల ప్రక్రియపై వివరాలు ఇవ్వాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు.

జగన్ ప్రభుత్వ హయాంలో కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమీపంలోని ఐటీ సెజ్ భూములను డీనోటిఫై చేయించి దానిలో 49.8 ఎకరాలను షిర్డిసాయి సంస్థకు రూ.42.48 కోట్లకు నామమాత్రపు ధరకు కట్టబెట్టారు. ఆ భూముల విలువ ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం రూ.150 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఈ భూముల్లో షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ శుచి అల్లాయ్స్ అండ్ కండక్టర్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ స్థాపించింది. అయితే విలువైన భూములను షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌కు అతి తక్కువ ధరకు కట్టబెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పులివెందులకు చెందిన న్యాయవాది టి. జయరామ్ సమాచార హక్కు చట్టం కింద అటవీ శాఖకు ఇటీవల దరఖాస్తు చేస్తూ వివరాలు కోరారు. దీంతో ఆ శాఖ వివరాలు అందించింది. షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ నిర్మించిన పరిశ్రమ ప్రాంతం శేషాచలం వన్యప్రాణి అభయారణ్యంగా పీసీసీఎఫ్ తన నివేదికలో పేర్కొంది. ఈ మేరకు జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ)కి నివేదికను కూడా సమర్పించింది.

సదరు పరిశ్రమ తమ శాఖ పరిధిలోని భూములలో వన్య, అటవీ చట్టాలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టారని తాజాగా గుర్తించారు. అటవీశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేసినట్లు గుర్తించిన అధికారులు సదరు సంస్థకు నోటీసులు జారీ చేశారు. ఈ విషయం మొత్తం మీడియాలో రావడంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించి విచారణకు ఆదేశించారు.

# లిక్కర్ స్కాం వెనక బిగ్ బాస్ ఎవరు ?

బిగ్ బాస్ అన్న పదానికి పొలిటికల్ డిక్షనరీలో చాలా పెద్ద అర్థమే ఉంది. పైగా అది ఎంతో స్ట్రాంగ్ వర్డ్ అని చెప్పాలి. సాధారణంగా పాలిటిక్స్ లో బాసులు ఉంటారు. బిగ్ బాసులు అంటే అది పాజిటివ్ కంటే నెగిటివ్ కామెంట్స్ నే ఎక్కువగా స్ప్రెడ్ చేస్తుంది. అపుడెపుడో ఉమ్మడి ఏపీలో ఒకసారి అసెంబ్లీలో నాటి నాయకుడు మైసూరారెడ్డి బిగ్ బాస్ అన్న పదం వాడినట్లుగా అంతా చెప్పుకున్నారు. అది ఎవరి మీద ఆయన వాడారో వారికి బాగా తగిలింది అని మీడియా రాసింది. అలా నాటి బిగ్ షాట్స్ భుజాలు తడుముకున్నారు. ఇపుడు ఇన్నేళ్ళ తరువాత ఏపీ రాజకీయాల్లో మరోసారి బిగ్ బాస్ అన్న పదం కనిపిస్తోంది. కొంతకాలంగా బిగ్ బాస్ చుట్టూనే పాలిటిక్స్ సాగుతోంది. అది కూడా లిక్కర్ స్కాం విషయంలో. వైసీపీ అయిదేళ్ళ పాలనలో లిక్కర్ స్కాం పెద్ద ఎత్తున సాగిందని, ఏకంగా మూడు వేల కోట్లకు పైగా స్కాం ఇందులో ఉందని ప్రచారం సాగుతోంది. డిజిటల్ పేమెంట్స్ కాకుండా నగదు చెల్లింపులు చేయడం అలాగే నాసి రకం మద్యాన్ని విక్రయించడం, అదే విధంగా కొత్త బ్రాండ్లను తీసుకుని రావడం ఇలా చాలానే లిక్కర్ విషయంలో ఉన్నాయని గత ప్రభుత్వం మీద కూటమి నేతలు అపుడు ఆరోపణలు పెద్ద ఎత్తున చేశారు. ఇపుడు చూస్తే అదే లిక్కర్ స్కాం అనడానికి ఆధారంగా మారుతోంది. ఇక ఏపీలో లిక్కర్ స్కాం విచారణ మెల్లగా మొదలై పీక్స్ కి చేరుకుంటోంది. నెమ్మదిగా బడా నాయకుల మీదనే దర్యాప్తు వెళ్తోంది. అరెస్టులు చూస్తే ఈ కేసులో చాలానే జరిగేట్టుగా ఉన్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఎవరు అరెస్టు అవుతారు ఎవరు ముందు ఎవరు తరువాత అన్న చర్చ కూడా సాగుతోంది. దాంతో పాటుగా ఈ



కేసులో మూలవిరాట్టులు ఉన్నారని వారిని పట్టుకుని అరెస్ట్ చేయాలని కూడా కోరుతున్న వారు ఉన్నారు. మరి బిగ్ షాట్స్ ఎవరూ అన్న చర్చ ఒక వైపు ఉండగానే టీడీపీ సీనియర్ నేత మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లిక్కర్ స్కాంలో బిగ్ బాస్ ని అరెస్ట్ చేయాలంటూ కీలకమైన ప్రకటన చేసారు. లిక్కర్ స్కాంలో వారినీ వీరినీ కాదు బిగ్ బాస్ ని ముందు అరెస్ట్ చేసి జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు. బిగ్ బాస్ దురాశ వల్లనే నాసిరకం మద్యం అమ్మకాలు జరిగాయని అన్నారు. అతి పెద్ద దోపిడీగా ఆయన అభివర్ణించారు. సీబీఐ ఈడీ రంగంలోకి దిగాలని ఆయన అంటున్నారు. పైగా ఇది మూడు వేల కోట్ల స్కాం కాదని ఏకంగా పదివేల కోట్ల స్కాం జరిగింది అని సోమిరెడ్డి తేల్చేశారు. సోమిరెడ్డి చాలా సీరియస్ ఆరోపణలే చేశారు. అవన్నీ ఇపుడు మంట పుట్టించేలా ఉన్నాయి. అసలే లిక్కర్ స్కాం మీద రాజకీయ రాద్ధాంతం రోజు రోజుకీ అధికం అవుతోంది. వైసీపీ నేతలలో గుబులు రేగుతోంది అని అంటున్నారు. అంతే కాదు ఈ స్కాం లో బడా వ్యక్తుల ప్రమేయం ఉందని చెబుతున్నారు. ఉన్నట్లుండి సోమిరెడ్డి బిగ్ బాస్ అని ఒక పెద్ద ఆరోపణ చేశారు. ఆ బిగ్ బాస్ ఎవరు అన్నదే చర్చగా ఉంది. సోమిరెడ్డి పేరు చెప్పలేదు. కానీ వేలు పెట్టి చూపుతున్నారు. ఆయన చెప్పిన పేరు ఎవరిదో అందరికీ చూచాయగా అర్థం అవుతోంది. కానీ ఆ పేరుని ఆయన చెప్పకుండానే ఎవరో అన్నది హింట్ ఇస్తున్నారు. సీబీఐ ఈడీలు చేయాల్సిన భారీ కుంభకోణం అంటున్నారు. మరి ఇన్ని చెప్పిన ఆయన బిగ్ బాస్ పేరు చెప్పడం మరచారా అనుకోవడానికి లేదు. వ్యూహాత్మకంగానే ఆయన అలా అంటున్నారు. ఇంతకీ బిగ్ బాస్ ఎవరు అంటే జవాబు అందరికీ ఇప్పటికే తెలిసిపోయిందా ఏమో.

# కార్డెన్ సర్చ్ ఆపరేషన్ ను నిర్వహించిన నంద్యాల పట్టణ పోలీసులు

**అనుమానాస్పద వ్యక్తులను వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు**

**అనుమానితుల ఇల్లు, అనుమానిత వ్యక్తులు, రౌడీ షీటర్లు నేరచరిత్ర గల వారి ఇల్లులో పోలీసుల ఆకస్మిక తనిఖీలు**





**నందుల క్రైం, ఏప్రిల్ 27, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని దేవనగర్ నాగుల కట్ట, దేవనగర్ పార్క్, నూరాని మసీద్ సెంటర్, ప్రాంతాలలో ఆదివారం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామని పోలీసులు తెలిపారు. అనంతరం అనుమానితులు, నేరచరిత్ర గలవారు, రౌడీషీటర్లు ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారని అనుమానంతో వారి వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది. శాంతిభద్రతలకు భంగం కలిగించిన నేరాలలో పాల్గొన్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో అనగా గంజాయి, అక్రమ మద్యం, నాటుసారా, మట్కా, జూదం మొదలగు వాటికి సంబంధించిన కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, టు టౌన్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కంబగిరి రాముడు, సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రెయిన్ డెడ్ గృహిణి మృతి - ముగ్గురికి అవయవదానం

**అవయవదానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు -లివర్, కిడ్నీలు దానం**

**కర్నూలు, ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 27)**
ఇంటిలో అన్నితానై చూసుకునే మహిళా మరణించిన తర్వాత ముగ్గురికి ప్రాణాదానం చేసింది.
పుట్టెడు దుఖంలో ఉన్నప్పటికీ వారి కుటుంబసభ్యులు తీసుకున్న నిర్ణయం ఎందరికో స్ఫూర్తిధాయకమైంది.
తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల జిల్లా బోంకూరు గ్రామానికి చెందిన కటికె నర్సిబాయి (55) గృహిణి. ఈ నెల 25వ తేదీన తీవ్రమైన తలనొప్పి వచ్చి కిందపడిపోవడంతో స్థానిక ఆస్పత్రికి తీసుకవెళ్లారు. అక్కడే కోమాలోకి వెళ్లారు. దీంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలులోని కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. రోగిని పరిశీలించిన వైద్యులు తలలోపల కుడి భాగంలో తీవ్ర రక్తస్రావం అయినట్లు గుర్తించారు. ఆమెను రక్షించడానికి కిమ్స్ వైద్యులు ఎంతో శ్రమించారు. కానీ దురదృష్టవశాత్తు ఆమె శనివారం బ్రెయిన్ డెడ్ అయ్యారు.ఆ తర్వాత అవయవదానంపై,



ఏపీ జీవన్ ధాన్ సమన్వయ కర్త డా. రాంబాబు బృందం మరియు కిమ్స్ ఆస్పత్రిలోని అవయవదాన సమన్వయకర్తలు మృతురాలి కుటుంబ సభ్యులకు, బంధువులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. అనంతరం భర్త, కుమారుడు మరియు కుటుంబ సభ్యుల అంగీకారంతో లివర్, రెండు కిడ్నీలు దానం చేశారు. చనిపోతూ కూడా మరో ముగ్గురికి ప్రాణదానం చేయడం మాకు గర్వంగా ఉందని మృతురాలి భర్త, కుమారుడు పేర్కొన్నారు. ఇంటి పెద్ద మరణించినా.. మరో ముగ్గురిలో జీవించి ఉన్నారని అన్నారు.
అనంతరం ఏపీ జీవన్ ధాన్, డా. రాంబాబు, కర్నూలు జిల్లా ఎస్పీ పోలీస్ బృంద సహాకారంతో ఏర్పాటు చేసిన గ్రీన్ ఛానెల్ ద్వారా అవసరం ఉన్నచోటికి అవయవాలను తరలించారని ఏపీ జీవన్ ధాన్ కమిటీ సభ్యులు తెలిపారు.

# కరోనా సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైలు

# ఎక్స్ప్రెస్ రైలును తక్షణమే పునర్ధించాలి

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 27 రిపబ్లిక్ న్యూస్**
కరోనా సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్ల ను,ఎక్స్ప్రెస్ రైళ్ల ను తక్షణమే పునరుద్ధరిం చేందుకు కృషి చేయాలని 27-04-2025న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రతినిధి వర్గం కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజును సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు,కర్నూలు నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర నాయకులు పి.గోవిందు, కార్యవర్గ సభ్యులు యు. కుమార్, భారత న్యాయవాదుల సంఘం ఐ ఏ ఎల్ జిల్లా కోశాధికారి పి.దస్తగిరి, సిపిఐ నాయకులు బంటుపల్లి సురేంద్ర కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు మాట్లాడుతూ నిరంతరం కరువు కాటకాలతో అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాల్లో,పూర్వ ఆంధ్ర ప్రదేశ్ రాజధాని కర్నూలు నుండి నేటి రాజధాని విజయవాడకు, కోస్తా, ఉత్తరాంధ్ర,ప్రాంతాలకు సౌకర్యంగా ఉండే విధంగా నడుస్తున్న రైళ్లను కరోనా సందర్భంగా రద్దు చేసి నాలుగు సంవత్సరాలు గడిచినా తిరిగి పునరుద్ధరించకపోవడంతో ప్రతినిత్యం విధులు నిర్వహించే ఉద్యోగులు, చిరు వ్యాపారులు, వ్యాపారులు చదువుకునే విద్యార్థులు,చిరు ఉద్యోగాలు చేసుకుంటున్న యువకులు,రైతులు, వ్యవసాయ వలస కూలీలు, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.రోడ్డు సౌకర్యం సక్రమంగా పట్టణాలకు లేని ప్రాంతాల్లో నడిచేటువంటి బెంగళూరు, హుబ్లీ నుండి గుంటకల్ మీదుగా డోన్,నంద్యాల మీదుగా నడిచేటువంటి రైళ్లు రద్దు చేయడం ద్వారా ప్రతి రోజు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు రైల్వే అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేసినప్పటికీ సౌకర్యం తిరిగి పునరుద్ధరించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయమై పార్లమెంటు సభ్యులుగా కేంద్ర రైల్వే శాఖ మంత్రితో, రైల్వే శాఖ ఉన్నతాధికారులతో చర్చించి రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను, ఎక్స్ప్రెస్ రైళ్లను పునరుద్ధరించి ప్రజలకు సౌకర్యం కలిగించాలని కోరారు. ప్రధానంగా ప్రస్తుతం కరోనా



తర్వాత ప్రస్తుతం ఎక్స్ప్రెస్ గా నడుస్తున్న హుబ్లీ-విజయవాడ రైల్ నెంబర్ 17329,విజయవాడ- హుబ్లీ రైల్ నెంబర్ 17330 లను ప్యాసింజర్ గా మార్పు చేసి,బెంగళూరు కంటోన్మెంట్- విజయవాడ రైల్ నెంబర్ 56504, విజయవాడ- బెంగళూరు కంటోన్మెంట్ రైలు నెంబర్ 56503ప్యాసింజర్ రైళ్ల ను పాత సమయానికి తక్షణమే పునరుద్ధరించాలి. ప్రతిరోజు ఉదయం గుంతకల్లు నుండి ఉదయం అయిదు గంటలకు బయలుదేరే గుంటకల్- కర్నూల్ రైలును కర్నూలు - గుంటకల్-బళ్లారి ప్యాసింజర్ రైలును పునరుద్ధరించి పాత సమయానికి నడపాలి. ప్రస్తుతం నంద్యాల నుండి వయా డోన్ మీదుగా ప్రస్తుతం కర్నూల్ నడుస్తున్న రైలు నెంబర్ 77 210 ను డోన్ మీదుగా అనంతపురం వరకు పొడిగించాలి.పూర్వ రాజధాని కర్నూలు నగరం నుండి మచిలీపట్నం నెం :07068, మచిలీపట్నం-కర్నూల్ ఎక్స్ప్రెస్ రైలు07067, కర్నూలు - కాకినాడ, కాకినాడ - కర్నూల్ నగరం ఎక్స్ప్రెస్ రైళ్ల ను తక్షణమే పునరుద్ధరించాలి. ప్రస్తుతం నడుస్తున్న మహబూబ్ నగర్- విశాఖపట్నం 12862, విశాఖపట్నం -కర్నూలు 12861ను డోన్ జంక్షన్ కు పొడగించి నడపాలి. హుబ్లీ నర్సాపూర్ ఎక్స్ప్రెస్ నెంబర్ 17226,నరసాపూర్ టు హుబ్లీ ఎక్స్ప్రెస్ రైల్ నెంబర్ 17225 ను పారిశ్రామిక పట్టణం బేతం చెర్ల లో హాల్టి ఏర్పాటు చేయాలి.డోన్ రైల్వే జంక్షన్ లో అన్ని ప్లాట్ఫారంలను కలుపుతూ వృద్ధులు, దివ్యాంగుల ప్రయాణ సౌకర్యం కోసం లిఫ్ట్ ను,రోప్ వేను ఏర్పాటు చేయాలి,వృద్ధులకు, జర్నలిస్టులకు రైలు ప్రయాణంలో ఇచ్చే రాయితీలను తిరిగి పునరుద్ధరించాలి,ప్రతిరోజు ఉదయం06-30 గంటలకు ధోన్ నుండి బయలుదేరే గుంటూరు ప్యాసింజర్ ను 5 నెంబర్ ప్లాట్ఫారం నుండి నడపడం వల్ల గూడ్స్ రైల్లు ఆగడం వల్ల లగేజ్ తో ప్లాట్ ఫారంకు వెళ్లే ప్రయాణికులకు తీవ్ర సౌకర్యంగా ఉన్నందున 1వ నెంబర్ ప్లాట్ ఫారం నుండి బయలుదేరే విధంగా మార్చాలి ....
ఎంపీ హామీ: గత పది నెలలుగా కరోనాలో రద్దయిన రైళ్లను పునరుద్ధారించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి, ఇటీవల కర్నూలు పర్యటనకు వచ్చిన రైల్వే జనరల్ మేనేజర్ ను కలిసి కోరారని ప్రతి రోజు కర్నూలు నుండి డోన్ మీదుగా విజయవాడ ను కలుపుతూ విశాఖపట్నం వరకు ఎక్స్ప్రెస్ రైలు ను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరానని తిరిగి మరోసారి రద్దయిన బెంగళూరు, హుబ్లీ నుండి గుంటకల్ మీదుగా డోన్,నంద్యాల మీదుగా రద్దయిన ప్యాసింజర్ రైళ్లను, ప్రతిరోజు ఉ.05-00 గం ల కు గుంతకల్ -కర్నూలు వరకు, కర్నూలు - గుంతకల్ మీదుగా బళ్లారి వరకు నడిచే ప్యాసింజర్ రైలును పునరుద్ధరించడానికి కృషి చేస్తానని మెమరాండంలో ఇచ్చిన సమస్యలపై పరిష్కరించడానికి తన వంతుగా తప్పు కుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 27, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. హత్య కేసుల్లో నిందితులుగా ఉండి తరచూ దాడులు, బెదిరింపులు, భూకబ్జాల ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి మాత్రం తీవ్ర స్థాయిలో



కౌన్సెలింగ్ నిర్వహించారు. నేరాలలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్ట



వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

**నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 27):** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట



వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# విద్యను ప్రైవేట్ పరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం- ఎస్ఎఫ్ఐ

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 27(రిపబ్లిక్ న్యూస్)**
ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలకు యాజమాన్యం చేతిలో రాష్ట్ర ప్రభుత్వం కీలు బొమ్మల మారిందని మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నగేష్ తెలిపారు.ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు రెండు రోజులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో




జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా, రంగప్ప అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు నగేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలో యాజమాన్యం ఎలా చెబితే అలా నిర్ణయాలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చాలగటం ఆడుతుందన్నారు. ఒకవైపు ఫీజుల పేరుతో ర్యాంకుల పేరుతో విద్యార్థులను వేధిస్తూ వారిని మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్న విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోపోవటం చాలా అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రతి విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు పూర్తి కాగానే సెలవలు ఇచ్చేవారు కాని ఈ సంవత్సరం మాత్రం అలా కాకుండా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులు క్లాసులు నిర్వహించటం అడ్మిషన్లు చేసుకోవచ్చు అని చెప్పటం ప్రైవేట్, కార్పొరేట్ కలశాలల యాజమాన్యం విచ్చల విడిగా క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులను నేటివరకు సెలవలు ఇవ్వని పరిస్థితి కనిపిస్తుంది. దినికి కారణం ఇంటర్మీడియట్ విద్యా మండలిలో నారాయణ, శ్రీ చైతన్య, యాస్ఆర్, ఇతర ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలకు చెందిన వారికి కి ప్రభుత్వంలో చోటు కల్పించటం వల్లనే ఈ కార్పొరేట్ విద్యా విధానాలు ఈ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యను నాశనం చేస్తున్నాయి అన్నారు. మెప్పు కోసమే విద్యాశాఖ మంత్రి పని చేస్తున్నారు తప్ప విద్యార్థుల కోసం కాదని ఆరోపించారు. ఇప్పటికైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారలోకేష్ మొద్దు నిద్ర వీడి తక్షణమే ప్రైవేట్, కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు సెలవులు మంజూరు చేసి వారిని మానసిక ఒత్తిడి నుండి దూరం చేయాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షుడు సాయి ఉదయ్, జిల్లా సహాయ కార్యదర్శి సంయుక్త, నగర నాయకులు ఆర్యన్, యోగి, పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

# సుద్దవాగులో చకచకా పూడికతీత పనులు..




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 27(రిపబ్లిక్ న్యూస్):**కొన్నేళ్లుగా శ్రీరామ్నగర్, గణేష్నగర్, బృందావన్ కాలనీ తదితర పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న మురుగు దుర్వాసనకు ఎట్టకేలకు మోక్షం లభించింది. రెండు జెసిబిలు, ఒక హిటాచితో 1.25 కిలోమీటర్ల మేర పూడికతీత పనులు చకచకా జరిగిపోతున్నాయి. మరో నాలుగు రోజుల్లో పనులు పూర్తి చేసి, వ్యర్థాలను అక్కడి నుండి ట్రాక్టర్లలో తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# ర్యాలీని జయప్రదం చేయండి



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా బహిరంగ ర్యాలీ ని జయప్రదం చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జాకీర్ మౌలానా రష్ది పిలుపునిచ్చారు. మసీద్ ఏ రిసల్ దార్ ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ సయ్యద్ జాకీర్ మౌలానా రష్దీ ,కోకన్వీనర్లు ,ఎస్ ఎం డి షరీఫ్, ఎం ఎ హమీద్, జయరాజు లు మాట్లాడుతూ సోమవారం ఉదయం 9 గంటలకు సోమవారం ఇస్లామియా అరబ్బీ కాలేజ్ గ్రౌండ్ నుంచి ర్యాలీ శాంతియుతంగా ,సామరస్యంగా కొనసాగడానికి ముస్లిం యువకులతో పాటు, హిందూ ,క్రైస్తవ సోదరులు సహకరించాలని, పెద్ద ఎత్తున ఈ నిరసన ర్యాలీలో మీరందరూ రావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొని వచ్చిన నల్ల చట్టాన్ని రద్దు చేయాలని, తక్షణమే సవరణలు వెనక్కి తీసుకోవాలని పాత చట్టాన్ని కొనసాగించాలని ,కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొని రావాలని, దానికి మన కర్నూలు నగర ప్రజలందరూ కూడా కుల,మత, ప్రాంత ,భేదాలు లేకుండా ముక్తకంఠంతో ఈ చట్టాన్ని వెనక్కి తీసుకొనే లా బిజెపి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొని రావాలని దానికి మన కర్నూలు ర్యాలీ నాంది పలికలని కోరారు. ఈర్యాలీలో ప్రజలందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## కలుషితమైన నిప్పుల వాగును శుభ్రం చేసి, పశు పక్షాదులకు త్రాగునీటి కోసం మట్టి ఆనకట్టను కట్టిన వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ.



**పాములపాడు ఏప్రిల్ 27 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, కంభం.మోహన్ గౌడ్, గంట.రమేష్, ఆదిరెడ్డి, గంట.మధు సుధాకర్, వై. దానమయ్య, లెనిన్ బాబు,శంకర్ రాములు నాయక్, హుసేన్ తదితరులతో కలిసి కలుషితమైన నిప్పుల వాగును శుభ్రపరచి, పశు పక్షాదుల త్రాగునీటి కోసం మట్టి ఆనకట్టను వేయడం జరిగింది. ఈ సందర్భంగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ నిప్పుల వాగు చెత్తాచెదారం నిండిపోయి కలుషితంగా ఉండేదని, దానిని జెసిబి సహాయంతో తీసివేసి, గ్రామ నాయకులతో కలిసి పశుపక్షాదుల మంచినీటి కొరకు, గ్రామంలోని కుళాయిలకు నీటి నిల్వ కొరకు మట్టి ఆనకట్టను నిర్మించడం జరిగిందన్నారు. ఈ నీళ్ల వలన ఎండలు తీవ్రతరంగా ఉన్న ఈ వేసవికాలంలో నీటి కొరత నిర్మూలించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

## పహల్గామ్ దుర్ఘటనపై సైనికుల సంఘం జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారీ రాఘవులు ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

**చిత్తూర్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్ ):** జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోపర్యాటక ప్రాంతమైన పహల్గామా నందు వివిధ దేశాల నుంచి పర్యాటకులు వేసవికాలం అయినందున కుటుంబ సభ్యులతో విహారయాత్రలకు విచ్చేయడం ఆనవాయితీగా ప్రతి సంవత్సరం వెళుతూ ఉంటారు. ఏప్రిల్ 22వ తారీఖున ఇస్లామిక్ ఉగ్రవాదులు అతి దారుణంగా మరియు కిరాతకంగా వారి కుటుంబ సభ్యులు ఎదురుగానే కాల్చి చంపడం చాలా హింసత్మక మైనా చర్యగా భావిస్తూ ఈరోజు చిత్తూరు లోని మాజీ సైనిక సంఘ అధ్యక్షులు, కార్యదర్శి వారి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి క్యాండిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని హాజరైన ప్రతి ఒక్కరూ మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానిక పాత బస్సు స్టాండ్ సర్కాల్ లోని గాంధీ విగ్రహం



ఎదుటా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. గతంలో కూడా పుల్వామా దాడిలో పాకిస్తాన్ తీవ్రవాదులు మిలటి రి సిబ్బంది 40 మందిని అతి దారుణంగా చంపడం జరిగింది. మన భారత ప్రభుత్వం సింధు జలాల నీటి సరఫరాని పాకిస్తాన్ కు నిలిపివేయడం జరిగింది. అక్రమంగా చొరబాటు దారులను వారం రోజుల్లోపు భారతదేశము నుండి వెళ్లిపోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం కూడా జరిగింది. అవసరమైతే మాజీ సైనికులు కూడా




యుద్ధం చేయడానికి చిత్తూరు జిల్లా నుంచి ఉత్సాహంతో యుద్ధంలో పాల్గొని శత్రువులను చీల్చి చెండాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమ%శీ% జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి కె.వి రాఘవులు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పలని మరియు కార్యదర్శి సురేంద్రబాబు కార్యవర్గ సభ్యులు మాజీ సైనికులు అందరూ పాల్గొని చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరడమైనది.

## మే 05న చలో విజయవాడ మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తాం.

### బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు.







**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 27ఏప్రిల్ (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 సంవత్సరంలో గుట్టు చప్పుడు కాకుండా 98 మంది ఎస్సీ,ఎస్టీ స్పెషల్ పోలీస్ స్టేషన్ల డిఎస్పీ లను రాష్ట్రవ్యాప్తంగా పోస్టింగ్లను రద్దు చేసిందని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు గారు ఆరోపించారు. ఈ స్పెషల్ డిఎస్పీల వ్యవస్థను ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని బలపరచడానికి, ఎస్సీ ఎస్టీ బాధితుల వర్గానికి మెరుగైన సత్వర న్యాయాన్ని అందించడానికి, పటిష్టంగా ఈ చట్టాన్ని అమలు చేయడానికి జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల ద్వారా 2014వ సంవత్సరంలో ఈ స్పెషల్ డిఎస్పీల వ్యవస్థనుఏర్పాటు చేశారని వీరు తెలియజేశారు. ఈ ఎస్సీ,ఎస్టీ సెల్ డిఎస్పి లను 2024లో పోస్టింగులు రద్దు చేసినప్పటికీ.... కొత్త ప్రభుత్వం బాధ్యతలు తీసుకున్న తర్వాత ఈ విషయం వారికి తెలిసిన... ఏమాత్రం సమస్య పరిష్కార దిశగా స్పందన లేదని వీరు ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సమస్యను పరిష్కారం చేయకుండా, చట్టాన్ని నీరు కార్చేరకంగా ప్రభుత్వం వ్యవహరిస్తే తప్పకుండా తిరుగుబాటు ఉద్యమం తప్పదని, అందుకు రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ సంఘాలను, ఇతర ప్రజాసంఘాలను, కలిసొచ్చే రాజకీయ పార్టీలను ఏకం చేసి విజయవాడ నడిబొడ్డున మే 5 న మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు అందుకోరకు పోస్టర్ని విడుతల చేశారు . ఈ పత్రికా సమావేశం లో.. బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి %ఎ%.గోవిందప్ప, చిత్తూరు జిల్లా అధ్యక్షులు సతీష్ గారు, ఉపాధ్యక్షులు %చీ%.కుమార్ గారు, హరి వర్ధన్, రాష్ట్ర యువత అధ్యక్షులు బాలు, భాస్కర్ వీరితోపాటు ఎక్కువ సంఖ్యలో బహుజనసేన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ క్రీడాకారిణి నస్రీన్ కు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చేయూత

### రూ.1,28,000 ఆర్థిక సహాయం అందజేత -అన్ని విధాల అండగా ఉంటానని హామీ

**కాకినాడ జిల్లా ప్రతినిధి 28 ఏప్రిల్ రిపబ్లిక్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం కు చెందిన జాతీయ బాక్సింగ్ క్రీడాకారిణి షేక్ నస్రీన్ కు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేయూతనందించారు. చిన్నతనం నుండి బాక్సింగ్ క్రీడపై మక్కువ పెంచుకున్న నస్రీన్ కుటుంబ సభ్యులు, దాతల ప్రోత్సాహంతో ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక పతకాలు సాధించి ఔరా అనిపించింది. తన అసమాన ప్రతిభతో నస్రీన్ 2019లో ఉత్తమ బాక్సర్ గా అవార్డు అందుకుంది. 2028 లో అమెరికా లో లాస్ ఏంజెల్స్ లో నిర్వహించనున్న ఒలంపిక్స్ లో పాల్గొని దేశానికి పతకం అందించడమే లక్ష్యంగా సాగుతున్న నస్రీన్ కు ఆర్థిక కష్టాలు చుట్టుముట్టాయి, రాజమండ్రిలో ఒక ప్రైవేట్ కంపెనీలో గుమస్తాగా పనిచేస్తున్న తండ్రి షేక్ మస్తాన్ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం. రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో పాల్గొనడంతో పాటు, ఒలంపిక్స్ క్రీడలకు సన్నద్ధం అవ్వాలంటే భారీగా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో దాతల ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది, ఇందులో భాగంగా నస్రీన్ తన సోదరుడితో కలిసి శనివారం కాకినాడ క్యాంప్ కార్యాలయంలో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను



కలిసి తన పరిస్థితిని వివరించడంతో పాటు బాక్సింగ్ లో తాను సాధించిన పతకాలు, అవార్డులు, భవిష్యత్ ప్రణాళికలు వివరించి ఆర్థికంగా చేయూతనందించాలని వేడుకుంది, నస్రీన్ అసమాన ప్రతిభ, ఆర్థిక పరిస్థితి చూసి చలించిపోయిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అప్పటికప్పుడు రూ. 1,28,000 నగదును నస్రీన్ కు అందించడం తో పాటు, భవిష్యత్తులో అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దీనిపై ఆనందం వ్యక్తం చేసిన షేక్ నస్రీన్ మాట్లాడుతూ ఇప్పటివరకు సహాయం కోసం ఎంతోమంది రాజకీయ నాయకులు,దాతలను సంప్రదించానని అయితే ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ లా ఆదరించిన వ్యక్తిని ఇప్పటి వరకు



చూడలేదన్నారు. సహాయం కావాలని తలుపు తట్టిన మొదటి రోజునే ఒక సోదరుడిలా ఆప్యాయంగా మాట్లాడి ఆర్థిక సహాయం అందించడంతో పాటు భవిష్యత్తులో అండగా ఉంటానని హామీ ఇవ్వడం జీవితాంతం మర్చిపోలేనన్నారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఇచ్చిన తోడ్పాటు,సహకారంతో ఈ ఏడాది మే నుండి డిసెంబర్ వరకు ఢిల్లీలో జరిగే శిక్షణా తరగతులకు హాజరవుతున్నాని, అందరి ఆశీస్సులతో వచ్చే ఒలంపిక్స్ లో కచ్చితంగా పతకం సాధిస్తానని షేక్ నస్రీన్ తెలిపారు.

## శక్తి యాప్ రిజిస్ట్రేషన్ ద్వారా విస్తృత ప్రయోజనాలు జిల్లా వ్యాప్తంగా అవగాహన

### చిన్న పిల్లలను పనిలో పెట్టుకోరాదని కౌన్సిలింగ్ నిర్వహించిన మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గౌతమి

### రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై నంద్యాల మహిళ జూనియర్ కళాశాల నందు అవగాహన కార్యక్రమం చేపట్టిన నంద్యాల హెడ్ క్వాటర్ శక్తి టీం బృందం

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 27, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా శక్తి అప్ వలన కలిగే ప్రయోజనాల గురించి, ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలు, అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన టోల్ ఫ్రీ నంబర్ల గురించి, చిన్న పిల్లలను పనిలో పెట్టుకోరాదని అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గౌతమి జిల్లాలోని వివిధ ఫ్యాక్టరీలు, హొటల్లు, భవన నిర్మాణాల వద్ద, మెకానిక్ షాపులు మొదలగు ప్రాంతాలను సందర్శించి చిన్నపిల్లలను పనులలో పెట్టుకోవడం నేరమని తద్వారా యజమానులు శిక్షార్హులు అవుతారని తెలియజేశారు. అనంతరం ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ లో నుండి డౌన్లోడ్ చేసి సెల్ఫోన్ లలో నిక్షిప్తం చేసుకోవాలని తద్వారా ఆపద సమయంలో పోలీసుల తక్షణ సహాయం కొరకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. నంద్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాలలో



శక్తి టీం బృందాలు బస్టాండ్ ,రైల్వే స్టేషన్ ముఖ్యమైన కూడళ్ళు, షాపింగ్ మాల్స్, ఉమెన్స్ హాస్టళ్ళు, పార్కులు సాయంత్రం వేళలో మహిళలు వాకింగ్ చేసే ప్రదేశాలు మొదలగు ప్రాంతాలలో పర్యటించి శక్తి యాప్ గురించి, ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలు అనగా బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , సైబర్ క్రైమ్ నేరాలు , రోడ్డు ప్రమాదాల నివారణ,మాదకద్రవ్యాల వలన కలిగే



నష్టాలు మొదలగు వాటి గురించి క్షుణ్ణంగా తెలియజేయడం జరుగుతుంది. సైబర్ నేరాల గురించి తెలియజేస్తూ సెల్ ఫోన్లలో తెలియని వ్యక్తుల నుండి వచ్చే అవాంఛిత సందేశాలు లింకులను క్లిక్ చేయకూడదని, మీ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఎవరితోనో షేర్ చేయరాదని తెలియజేశారు. కొత్త క్రిమినల్ చట్టాలుపై అవగాహన కల్పించడం జరిగింది.

## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం..

### -రాష్ట్ర మంత్రి టీజీ భరత్



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 27 రిపబ్లిక్ న్యూస్:**ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా ప్రతి ఒక్క హామీని తప్పకుండా నెరవేరుస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఎన్నికల హామీ మేరకు మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించి వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచి విడుదల చేయడం జరిగిందని ఒక ప్రకటన ద్వారా మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని తమ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా అని ప్రశ్నించారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిందని.. కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల దశ మారిందని తెలిపారు. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలిపారు.రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నామని, మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నామన్నారు. అంతేకాకుండా వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉందన్నారు. రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయని, దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉంటోందన్నారు. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోందని పేర్కొన్నారు. చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలున్నాయని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలని మంత్రి పేర్కొన్నారు.

## నేటి నుంచి గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం

**రిపబ్లిక్ న్యూస్.( ఏప్రిల్ 27) గడివేముల.**

ఈనెల 28వ తేదీ నుంచి మే నెల 6వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు గడివేముల గ్రంథాలయ శాఖ సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాంను గ్రంథాలయ అధికారి వి. వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను బయట ఎండలో తిరగనీయకుండా గ్రంథాలయానికి పంపగలరని తద్వారా ఇక్కడి అనుభవ ఉపాధ్యాయులతో చదివించడం, కథల ద్వారా నీతి బోధించడం ద్వారా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం క్యారం బోర్డు, చదరంగం పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ ,ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయబడును. ఈ కార్యక్రమంలో తమ పిల్లలను గ్రంథాలయంలో సభ్యులుగా చేర్పించి పిల్లలలో గ్రంథ పఠనం అలవలేలా అలవాటుగా మారితే తద్వారా సమాజ సేవలో బావి భారత పౌరులుగా చూడవచ్చునని తెలుపుతూ పిల్లలను సెల్ ఫోన్ దృష్టిని మళ్లించి వారి మానసిక స్థితి నుండి కాపాడుటకు ప్రతి ఒక్కరూ తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి గ్రంథాలయాల బాట పడేలా కనీసం ఒక గంట అయినా గ్రంథాలయంలో గడపవలెను. వు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడును అని గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

## ఉన్నతాధికారులకు శానిటేషన్ పనులు అప్పగించరాదు




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్)**వార్డు సచివాలయ శానిటేషన్ మరియు ఎన్విరాన్మెంట్ సెక్రటేరియస్ లను చెత్త గ గకొనసాగింపు కుప్పల దగ్గర కాపలా కాసేలా తాడేపల్లి గూడెం మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీచేయడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఖండించింది. రాత్రి 9 నుంచి 11 గంటల వరకూ వీధుల్లో ప్రజలు చెత్తవేయకుండా చూసే బాధ్యత అప్పగించడాన్ని ఏపీజీఈఏ కర్నూలు జిల్లా అధ్యక్షులు బంగి శ్రీధర్ తప్పుబట్టారు. మున్సిపల్ కార్మికులు ఉండగా, ఉన్నత చదువులు చదివిన శానిటేషన్ మరియు ఎన్విరాన్ మెంట్ సెక్రటరీలను వేళ పాళ లేకుండా రాత్రి పూట డ్యూటీలను అప్పగించడం సరికాదన్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కర్నూలు లో ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సెక్రటరి సురేష్ రెడ్డి, సిటీ అధ్యక్ష కార్యదర్శులు మురళీదర్ నాయుడు, చెన్నక్రిష్ణ పాల్గొన్నారు.

చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్యకు కారకులైన వారిని

# తక్షణమే అరెస్టు చేయాలి

## -సి డబ్ల్యూ సి సభ్యులు ఎన్ రఘువీరారెడ్డి



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 27)** ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చిప్పగిరి లక్ష్మీ నారాయణ హత్య చేసిన దుండగులను వెంటనే పట్టుకోవాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, మాజీ మంత్రి యన్ రఘువీరా రెడ్డి డిమాండ్ చేశారు. రఘువీరా రెడ్డి కర్నూలు మరియు అనంతపురం జిల్లా ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడి, చిప్పగిరి లక్ష్మీ నారాయణ హత్యకు కారకులైన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని కోరారు. లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూని సంతాపాన్ని తెలియజేసారు. అనంతరం పీసీసీ ప్రధాన కార్యదర్శి కర్నూలు జిల్లా కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి అంబటి రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నేత, దళిత నాయకుడు చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని శాంతి భద్రతల వైఫల్యం స్పష్టంగా కనబడుతుందని, నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలనీ లక్ష్మీనారాయణ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, చిప్పగిరి లక్ష్మీనారాయణ కుటుంబానికి అండగా వుంటుందని హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని రామకృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు.

# పొగాకు పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**పొగాకు రైతుల గోడు అధికారులకు పట్టదా.? పొగాకు రైతులకు న్యాయం చేయకపోతే నిరసనలకు సిద్ధం.**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం.**





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 27(రిపబ్లిక్ న్యూస్)**

జిల్లాలో పొగాకు పంటను కొనుగోలు చేయకుండా రైతులును తీవ్రంగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,తక్షణమే పొగాకు కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం డిమాండ్ చేశారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో గత సంవత్సరం బార్లీ మీదలగు పొగాకు ధరలు బాగా ఉండటంతో ఈ ఏడాది కూడా ధరలు బాగా ఉంటాయని కంపెనీల ప్రతినిధులు ప్రోత్సహించడంతో రైతాంగం ఇస్తారంగా బార్లీ (సిగరెట్ )%జ.×.చీ 5 జఎష్ట్ర% 3 రుష్టికా (బీడీ) ఏ119 రకాల తో పాటు నాటు రకాలు కూడా పెద్ద ఎత్తున ఉమ్మడి కర్నూలు జిల్లాలో విస్తృతంగా సాగు చేశారని అన్నారు.చాలా ఎకరాలలో ఈ సంవత్సరము పంట వేశారని,దక్కన్ జిపిఐ వి.టి.ఎస్ తదితర కంపెనీలు బల్లి పొగాకు ను మరియు సిగరెట్ కు ఉపయోగించి పొగాకు ను రైతులకు ఇచ్చారని,పంట వేసుకోమని కంపెనీలు ఏజెంట్లు గ్రామాలు తిరిగి రైతులతో సంప్రదించి ప్రోత్సహించారని అన్నారు. రైతులు పొగాకు పంట పండిస్తే ఒక క్వింటం 18 వేల రూపాయల ప్రకారం కొనుగోలు చేస్తామని మాట ఇచ్చి,పంట పండి చేతికి వచ్చిన తర్వాత పంటను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని పార్లమెంటు పరిధిలో ఉన్నటువంటి కర్నూలు, కోడుమూరు ఎమ్మిగనూరు, ఆదోని,ఆస్పరి, పత్తికొండ,వెల్దుర్తి, క్రిష్ణగిరి తదితర ప్రాంతాలలో విస్తారంగా సాగు చేశారని, ఒక ఎకరానికి 60,000 దాకా పెట్టుబడి కూడా పెట్టారని,రైతులు ఇంత భారీగా పెట్టుబడి పెట్టి, పొగాకు పంట పండిస్తే పంట చేతికి వచ్చిన తర్వాత కంపెనీ గోదాములకు పొగాకును తీసుకెళ్తే, పొగాకు బేళ్లను వెనకకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పొగాకు ను తక్కువ ధర కొనుగోలు చేస్తున్నారని, ఒక క్వింటాం 5000 నుండి 6000 రూపాయల ప్రకారం కొనుగోలు చేస్తున్నారని, ఈ ధర ఏమాత్రం సరిపోదని అన్నారు. ఈ ధరకు రైతు పొగాకును అమ్మితే తీవ్రమైన తీవ్రమైన నష్టాలకు గురి కావడం జరుగుతుందని అన్నారు. నాణ్యమైన పొగాకు కూడా న్యాయబద్ధమైన ధర ఇవ్వటం లేదని అన్నారు. ఈ దుస్థితి ఏంటని ప్రశ్నించిన రైతులపై దాడి చేశారని అన్నారు. ఓర్వకల్లు లో మొన్న రైతును కంపెనీకి సంబంధించిన గుమస్తాలు కంపెనీ యాజమాన్యం దాడి చేసి తీవ్రంగా గాయపరిచిందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని పొగాకును తీసుకుని వస్తే కొనకుండా రోజుల తరబడి అక్కడే ఉంచుకుంటున్నారని, దీని ద్వారా రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో అక్కడే గోడౌన్ దగ్గర కాపలా కాసుకుంటూ చేసేది ఏమీ లేక బిక్కు బిక్కుమంటూ పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా మండలంలో ఉన్నటువంటి వ్యవసాయ అధికారి గోడౌన్ల దగ్గర కనిపించడం లేదని, ఎమ్మార్వో కూడా ఏమాత్రం కూడా చొరవ చూపడం లేదని అన్నారు. మండల అధికారి అదేవిధంగా వ్యవసాయ అధికారి స్థానికంగా ఉన్నప్పటికీ కూడా పొగాకు అమ్మించడంలో ఎందుకు విఫలమయ్యారని ప్రశ్నించారు. రైతులు సుదూర ప్రాంతాల నుంచి పొగాకు కంపెనీ దగ్గరికి సరుకు అమ్ముకోవడానికి వస్తే పొగాకు పంపించాల్సినటువంటి రెవిన్యూ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు తమకు పట్టనట్లు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని అన్నారు. ఇంతకన్నా నీచమైన మరియు సోమరిపోతు చర్య మరొకటి లేదని అన్నారు. రైతుల పక్షాన నిలబడి మాట్లాడాల్సిన అధికారులు రైతులకు ఏమాత్రం న్యాయం చేయడం లేదని, కావున తక్షణమే రైతుల పండించిన పంటను మార్ఫెడ్ ద్వారా క్వింటాల్ 18 వేల రూపాయల ప్రకారం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి, గోడౌన్ల దగ్గరికి వచ్చిన రైతులు తెచ్చినపొగాకు మొత్తమును ను కంపెనీ యజమానులతో చర్చించి, వారు ఏజెంట్ తో చర్చించి, రైతులకు న్యాయం చేయాలని,ఎడల పొగాకునంతా కూడా సమీకరించి జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర పొగాకుతో నిరసన తెలియజేస్తామని, ఎంపీ నాగరాజు కూడా ఈ విషయంలో రైతుల పక్షా నిలబడాలని రైతులకు న్యాయం చేయాలని, ప్రభుత్వంతో సంప్రదించి, పొగాకు రైతులకు న్యాయం చేయాలని వారు విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి మహేష్ మరియు రైతు సంఘం నాయకులు దొడ్డిపాడు మహమ్మద్ భాష,రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ కోయ శ్రీహర్ష భార్య విజయ ప్రసవం

## - పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన కలెక్టర్ భార్య విజయ

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ పలువురి అభినందనలు ..



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్) :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష దంపతులకు మరో వారసుడొచ్చాడు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కలెక్టర్ కోయ శ్రీహర్ష భార్య విజయకు ప్రభుత్వ వైద్యులు ప్రసవం చేయగా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఏరియా ఆసుపత్రికి సంబంధించిన సీనియర్ వైద్యురాలు హెచ్వోడి అరుణ నేతృత్వంలో శిరీష,లక్ష్మి వైద్య బృందం కలెక్టర్ భార్యకు శస్త్ర చికిత్సలు నిర్వహించి పురుడు పోశారు. జిల్లా కలెక్టర్ భార్య విజయ గర్భవతిగా ఉన్నప్పటి నుండి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి లోనే వైద్య సేవలను పొందుతుంది. ప్రతి నెల క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య పరీక్షలు నిర్వహించుకుంది. కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఇది రెండో సంతానం, మొదటి సంతానంలో కూడా కుమారుడు జన్మించగా రెండో సంతానంగా కూడా కలెక్టర్ కు మరో వారసుడొచ్చాడు. ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ భార్య కు సక్సెస్ గా ఆపరేషన్ జరిగి పండంటి బిడ్డకు జన్మనివ్వడంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబరంలో ఉన్నారువైద్యులతో ఒక తండ్రిగా జిల్లా కలెక్టర్ తన ఆనందాన్ని సంతోషాన్ని పంచుకోవడం కనిపించింది. ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య సేవలు పొందాలన్న సర్కారు ఆలోచన విధానాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ తూచా తప్పకుండా పాటించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య సేవలు పొందాలన్న ఆలోచన విధానంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ పలువురికి ఆదర్శంగా నిలిచాడు. కలెక్టర్ తీరును అందరూ అభినందించారు.

# లింగాపురంలో భారీ వర్షం

## వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యం

## దిక్కుతోచని రైతన్నలు





**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 27, (రిపబ్లిక్ న్యూస్ ):** బండి ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది.మండలంలోని లింగాపురం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు భారీ వర్షం కురవడంతో కల్లాలలో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది.అలాగే భోజనం గ్రామంలో తేలిక పాటి వర్షం కురిసింది.ఒక పక్క నలభై డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు ఉన్న సమయంలో ఉన్నఫళంగా అకస్మాత్తుగా వాతావరణం మార్పు చెంది ఉరుములు ,మెరుపులతో 20 నిమిషాల పాటు ఏకదటిగా లింగాపురం గ్రామం మీదనే భారీ వర్షం పడడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో తికమక పడ్డారు.కళ్ళాల్లో ఆరబోసిన వరి ధాన్యం కళ్లెదుటే తడిసి పోతుండగా ధాన్యం పైన టార్పాలిన్ పట్టాలు కప్పెందుకు శతవిధాలుగా ప్రయత్నం చేస్తున్న భారీ వర్షం దంచి కొట్టడంతో రైతులు చేస్తున్న కృషి ఫలించలేదు. ఎట్టకేలకు వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది.దీంతో రైతులు లబోదిబోమంటు అల్లాడి పోయారు.అనుకోకుండా కురిసినా అకాల వర్షానికి రైతన్న కుదేలవుతున్నారు. ఒకవైపు వరి ధాన్యానికి గిట్టుబాటు ధర లేక తక్కువ ధరకే అమ్ముకుంటున్న రైతన్నలకు అకాల వర్షంతో తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది. ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు.

# అప్పుడూ.. ఇప్పుడూ

# తెలంగాణకు విలన్ కాంగ్రెస్సే

## ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్

**వరంగల్/ఏప్రిల్ 27(రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం పాలిస్తున్న తీరును చూస్తుంటే.. తనకు బాధ కలుగుతోందని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అన్నారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆగం చేస్తుంటే తన మనసు కాలుతోందని, దుఃఖం వస్తోందని తెలిపారు. తమ హయాంలో తెలంగాణలో భూముల ధరలు పెంచితే ఇప్పుడు దారుణంగా పడిపోయాయన్నారు. ఎక్కడ చూసినా కరెంటు కోతలే ఉన్నాయని, ప్రజలకు తాగునీరు, పంటలకు సాగునీరు అందడం లేదని, తెలంగాణ రైతాంగం మళ్లీ దోపిడీకి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొడుతోందని మండిపడ్డారు. ఏడాదికి రూ.10 నుంచి రూ.15 వేల కోట్ల ఆదాయాన్ని తాము పెంచితే.. రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని, అవివేకంతో నాశనం చేశారని ఆరోపించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని తాము అద్భుతంగా తీర్చిదిద్దితే.. ఒక్క ఏడాదిలోనే పరిస్థితి అంతా తలకిందులైందని వ్యాఖ్యానించారు. 'కేసీఆర్ పక్కకు పోగానే ఇంత ఆగమైతదా?' అని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ 11 ఏళ్లలో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మావోయిస్టులను ఏరివేసేందుకంటూ చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను వెంటనే ఆపాలని, ప్రజాస్వామ్యానికి అవకాశమిస్తూ నక్సలైట్లతో చర్చలు జరపాలని అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణకు ఎప్పుడూ నంబర్‌వన్ విలన్ కాంగ్రెస్ పార్టీయేనని, మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని దెబ్బతీసిందని అన్నారు.

"కన్నతల్లిని, జన్మభూమిని మించిన స్వర్గం ఏదీ లేదన్న శ్రీరామచంద్రుని స్ఫూర్తితో.. దిక్కుతోచని స్థితిలో, ఆత్మహత్యలకు ఆలవాలమై, వలసలకు నిలయమై, వలసవాదుల విషకౌగిలిలో చిక్కి నలిగిపోతున్న తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేయాలని, స్వరాష్ట్రం సాధించాలని నేను ఒక్కడిగా బయలుదేరిన. తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన. 25 ఏళ్ల క్రితం ఈ గులాబీ జెండా ఎగిరింది. ఈ జెండాను ఎందరో అవమానపరిచారు. అవహేళన చేశారు. అనేక త్యాగాలతో, ఆత్మ బలిదానాలతో ఎగిరిన జెండా... ఉద్యమ తరంగమై ఎగిసిపడింది. ఒకదశలో బరిగీసి.. బిడ్డా నా తెలంగాణను అక్కడ పెట్టు అని నిలబడినం. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ప్రజలు దీవిస్తే పదేళ్ల పాటు ధగధగలాడే తెలంగాణను తయారుచేసినం. 25 ఏండ్ల సుదీర్ఘ చరిత్రతో ఈ వరంగల్ గడ్డమీద రజతోత్సవ సభను జరుపుకొంటున్నాం" అని కేసీఆర్ అన్నారు. 60 ఏండ్ల సమైక్య పాలనలో తెలంగాణ.. వేదనకు, దుఃఖం, హింస, అణవేతకు గురైందని, ఆనాడు కాంగ్రెస్, టీడీపీలో ఉన్న ఇక్కడి నేతలు.. పదవుల కోసం పెదవులు మూసుకున్నారే తప్ప.. ఏనాడూ నోరు తెరిచి మాట్లాడలేదని, గులాబీ జెండా ఎగిరేదాకా సోయిని ప్రదర్శించలేదని ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శాసనసభలో.. తెలంగాణ పదాన్ని నిషేదించారని తెలిపారు. ఆనాడైనా, ఈనాడైనా తెలంగాణకు విలన్ నెంబర్‌వన్ కాంగ్రెస్ పార్టీయేనని కేసీఆర్ అన్నారు. "తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రంలో ఉన్నప్పుడు బలవంతంగా ఆంధ్రాలో విలీనం చేసింది కాంగ్రెస్ పార్టీ.. జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం. 1969లో ఉద్యమం వస్తే.. 400 మంది తెలంగాణ బిడ్డల్ని పిట్టల్లా కాల్చి చంపింది ఆనాడు ఉన్న ఇందిరాగాంధీ ప్రభుత్వం. మళ్లీ 2001 నుంచి మనం విజృంభిస్తే మళ్లీ ఇదే కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్లు ఏడిపించింది. నా నిరాహార దీక్ష, ప్రజల భయంకరమైన పోరాటం కారణంగా రాజకీయ అవసరాల కోసం ఇష్టం లేకపోయినా తెలంగాణ ఇచ్చింది" అని కేసీఆర్ వివరించారు.





### అధికారాన్ని బాధ్యతగా తీసుకున్నాం..

ప్రజలిచ్చిన అధికారాన్ని పదవులు అనుభవించడానికి కాకుండా.. బాధ్యతగా తీసుకున్నామని కేసీఆర్ అన్నారు. ఎక్కడున్న తెలంగాణను ఎక్కడికి తీసుకెళ్లామో ప్రజలకు తెలుసునని, అనేక రంగాల్లో అవార్డులు వచ్చాయని, అద్భుతాలు సృష్టించామని తెలిపారు. అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెసను మించినోడు లేదని, ఇక్కడున్నోళ్లు చాలరన్నట్లుగా డూప్లికేట్ గాంధీలు ఢిల్లీ నుంచి దిగివచ్చి చప్పట్లు కొట్టి డ్యాన్సులు చేశారని విమర్శించారు. రైతుబంధు, పింఛన్లు పెంచుతామని మోసం చేశారని, ఆడపిల్లలు స్కూటీలు, విద్యార్థులకు రూ.5 లక్షల బ్యాంకు గ్యారెంటీ కార్డులు, కల్యాణలక్ష్మికి అదనంగా తులం బంగారం, పంటలకు రూ.500 బోనస్, రూ.2 లక్షల రుణమాఫీ.. ఇలా 420 హామీలు ఇచ్చి ఎగ్గొట్టారని మండిపడ్డారు. ఉచిత బస్సు పథకం పెడితే.. మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునేందుకే ఉపయోగపడుతోందన్నారు. కాంగ్రెస్ నేతలు తమపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. "మా అంత సిపాయిలు లేరని చెబితే.. జనం నమ్మిండ్లు, బోల్తా పడ్డరు. గల్లంతైండ్లు. ప్రజలను దగాచేసి, మంచిగున్న తెలంగాణను ఆగం చేసిండ్లు" అని ధ్వజమెత్తారు. పేదలన్నాక ఎక్కడో ఒకచోట గుడిసెలు వేసుకుంటారని, చిన్నగా ఇళ్లు కట్టుకుంటారని కేసీఆర్ అన్నారు. అలాంటి వారిని గుర్తించి తాము లక్షలాది ఇంటి పట్టాలు ఇస్తే ఇపుడు హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూలగొట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే తెలంగాణను నంబర్‌వన్ స్థాయికి తాము తీసుకెళితే.. ఇప్పుడు 14వ స్థానానికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన వారికి సమయం ఇవ్వాలనే తాను ఇన్నాళ్లూ మాట్లాడలేదని, ఇక అడగాల్సిన సమయం వచ్చిందని అన్నారు. భూముల అమ్మకం తప్పు కాదని, ప్రజలకు మేలు చేసేందుకు అమ్మవచ్చునని, కానీ.. ఏది అమ్మాలో, ఏది అమ్మకూడదు అనే విచక్షణ ఉండాలని కేసీఆర్ హితవు పలికారు. యూనివర్సిటీ భూములను ఎలా అమ్మేస్తారని మండిపడ్డారు. మంచి పథకాలను ఏ నాయకుడు పెట్టినా కొనసాగించాలని, కేసీఆర్ కిట్‌ను ఎందుకు బంద్ చేశారని ప్రశ్నించారు.

# టాప్ లేపిన బెంగళూరు



## ఆదుకున్న క్రునాల్, కోహ్లీ

## ఢిల్లీపై ఆరు వికెట్లతో విజయం

న్యూఢిల్లీ: తాజా సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) అదరగొడుతోంది. మరీ ముఖ్యంగా ప్రత్యర్థుల సొంత మైదానాల్లో తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకుంటూ తొలి టైటిల్ కోసం దూసుకెళ్తోంది. ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 163 పరుగుల ఛేదనలో అనూహ్యంగా తడబాటుకు గురైనా ఆర్‌సీబీ ఒత్తిడికి లోనుకాలేదు. క్రునాల్ పాండ్యా (47 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 73 నాటౌట్) సమయోచిత ఆటతీరుకు, ఛేజింగ్ రారాజు విరాట్ కోహ్లీ (47 బంతుల్లో 4 ఫోర్లతో 51) సహకారం అందించగా ఢిల్లీ క్యాపిటల్స్‌పై 6 వికెట్ల తేడాతో ఆర్‌సీబీ నెగ్గింది. దీంతో 14 పాయింట్లతో పట్టికలో టాప్‌నకు చేరి ప్లేఆఫ్స్ ఆశలను మరింత మెరుగుపర్చుకుంది. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా ఢిల్లీ 20 ఓవర్లలో 8 వికెట్లకు 162 పరుగులు చేసింది. రాహుల్ (41), స్టబ్స్ (34), పోరెల్ (28) మాత్రమే రాణించారు. భువనేశ్వర్‌కు 3, హాజెల్‌వుడ్‌కు 2 వికెట్లు దక్కాయి. ఛేదనలో బెంగళూరు 18.3 ఓవర్లలో 4 వికెట్లకు 165 పరుగులు చేసి గెలిచింది. టిమ్ డేవిడ్ (5 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 19 నాటౌట్) చివర్లో మెరిశాడు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా క్రునాల్ నిలిచాడు.

%శతక భాగస్వామ్యంతో..: ఆర్‌సీబీ ముందు ఓ మాదిరి ఛేదనే అనిపించినా.. డీసీ బౌలర్లు ఆదిలోనే ఝలక్ ఇచ్చారు. ఓవర్లు సాగుతున్న కొద్దీ లక్ష్యం కఠినంగా మారుతుండడంతో ఫలితంపై ఉత్కంఠ ఏర్పడింది. అయితే ఓపెనర్ విరాట్‌కు తోడు క్రునాల్ అద్భుత ఆటతీరుతో శతక భాగస్వామ్యం నమోదు చేసి జట్టును గట్టెక్కించారు. చివర్లో టిమ్ డేవిడ్ (19 నాటౌట్) ధమాకా ఆటతీరుతో మురిపించాడు. ఓపెనర్ బెథెల్ (12), దేవ్‌దత్ (0)లను స్పిన్నర్ అక్షర్ మూడో ఓవర్‌లోనే పెవిలియన్‌కు చేర్చి షాకిచ్చాడు. కాసేపటికే కెప్టెన్ రజత్ (6)ను కరుణ్ రనౌట్ చేయడంతో ఆర్‌సీబీ తీవ్ర ఒత్తిడిలో పడింది. అటు పవర్‌ప్లేలో కేవలం 35/3 స్కోరుకే పరిమితం కావడంతో ఛేదన కష్టమే అనిపించింది. కానీ ఈ ఇబ్బందికర పరిస్థితిలో విరాట్-క్రునాల్ జోడీ నిలబడింది. వికెట్‌ను కోల్పోకూడదనే లక్ష్యంతో వీరు ఆచితూచి ఆడారు. అటు సాధించాల్సిన రన్‌రేట్ పెరుగుతున్నా బెదరలేదు. 13వ ఓవర్‌లో క్రునాల్ రెండు సిక్సర్లతో కాస్త కదలిక వచ్చింది. అలాగే 38 బంతుల్లో అతడు కెరీర్‌లో రెండో ఫిఫ్టీని పూర్తి చేశాడు. అటు విరాట్ సైతం తన హ్యాట్రిక్ హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. 17వ ఓవర్‌లో క్రునాల్ 2 ఫోర్లతో 12 రన్స్ సమకూరాయి. ఇక తర్వాతి ఓవర్‌లోనే విరాట్ వెనుదిరగడంతో మూడో వికెట్‌కు 119 పరుగుల భాగస్వామ్యం ముగిసినప్పటికే ఆర్‌సీబీ విజయం దరిదాపుల్లోకి వచ్చింది. 12 బంతుల్లో 17 రన్స్ కావాల్సిన వేళ టిమ్ డేవిడ్ 6,4,4,4తో 9 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించాడు.

మెరుపుల్లేవ్..: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీని ఆర్‌సీబీ బౌలర్లు గణనీయంగా కట్టడి చేశారు. అటు స్లో వికెట్ కావడంతో డీసీ బ్యాటర్లు పరుగులు సాధించేందుకు తంటాలు పడ్డారు. దీనికి తోడు వరుస విరామాల్లో వికెట్లు కోల్పోవడంతో రిస్క్ తీసుకోలేక ఒత్తిడిలో పడింది. మధ్య ఓవర్లలో రాహుల్ క్రీజులో నిలిచినా భారీ షాట్లు ఆడలేకపోయాడు. అయితే చివరి మూడు ఓవర్లలో స్టబ్స్ వీరవిహారంతో ఢిల్లీ గౌరవప్రదమైన స్కోరందుకుంది. ఆరంభంలో ఓపెనర్ పోరెల్ మాత్రం ధాటిని కనబర్చాడు. తొలి బంతినే ఫోర్‌గా మల్చిన తను మూడో ఓవర్‌లో రెండు సిక్సర్లతో 17 రన్స్ రాబట్టాడు. కానీ అతడి దూకుడుకు నాలుగో ఓవర్‌లోనే బ్రేక్ పడింది. తర్వాతి ఓవర్‌లోనే కరుణ్ (4) కూడా వెనుదిరిగినా పవర్‌ప్లేలో జట్టు 52/2తో ఫర్వాలేదనిపించింది. అనంతరం డీసీ ఇన్నింగ్స్ నత్తనడకన సాగింది. స్పిన్నర్లు సుయాష్, క్రునాల్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో బౌండరీలు రావడం గగనంగా మారింది. రాహుల్, డుప్లెసి మధ్య మూడో వికెట్‌కు 28 రన్స్ జత చేరాయి. అక్షర్ (15) ఉన్నంతసేపు వేగం కనబర్చాడు. 17వ ఓవర్‌లో రాహుల్, అశుతోష్ (2)ల వికెట్లను తీసి భువీ గట్టి దెబ్బ తీశాడు. అప్పటికి స్కోరు 120/6. ఈ దశలో 150 కూడా అతికష్టంగా మారింది. కానీ 18వ ఓవర్‌లో విప్రజ్ (12) సిక్సర్, స్టబ్స్ ఫోర్‌తో 17 రన్స్ సమకూరగా, 19వ ఓవర్‌లో స్టబ్స్ మరింత చెలరేగి 4,6,4తో 19 రన్స్ రాబట్టాడు. కానీ చివరి ఓవర్‌లో భువీ ఆరు పరుగులే ఇచ్చి స్టబ్స్ వికెట్ తీయగా.. విప్రజ్ రనౌటయ్యాడు.

# కిశోర్ కు మంచి భవిష్యత్ ఉంది

## ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి



ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన చేస్తూ అభిమానులను నిరాశపరుస్తోంది. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో ఆరింటిలో ఓడి పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో నిలిచింది. అయితే తాజాగా చెపాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచులో విజయం సాధించి ప్లే ఆఫ్స్ ఆశల్ని సజీవం చేసుకుంది. అయితే మ్యాచ్ అనంతరం ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ జట్టు.. మెగా వేలంలో ఓ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ను దక్కించుకునేందుకు తీవ్రంగా పోటీ పడిందని, కానీ కొనుగోలు చేయలేక పోయిందని చెప్పాడు.గుజరాత్ టైటాన్స్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ రవిశ్రీనివాసన్ సాయి కిశోర్ ప్రదర్శన తనను బాగా ఆకట్టుకుందని తెలిపాడు హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి. “కిశోర్ కు మంచి భవిష్యత్ ఉంది. అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ముంబై జట్టులో మిచెల్ శాంట్నర్, పంజాబ్ కింగ్స్ తరఫున హర్‌ప్రీత్ బ్రార్ మంచిగా ఆడుతున్నారు. ఇక సాయి కిశోర్ అద్భుతం. మెగా వేలంలో అతడిని కొనుగోలు చేసేందుకు బాగా ప్రయత్నించాం. చాలా దగ్గరి వరకు వెళ్లాం. అతడు మా జట్టులో ఉండాలని కోరుకున్నాం. పరిమిత ఓవర్ల క్రికెట్ లో మంచి బౌలర్‌కు కావాల్సిన అన్ని లక్షణాలు ఆయనలో ఉన్నాయి. అతడు చాలా ధైర్యంగా ఆడతాడు. బంతిని బాగా తిప్పగలిగే సామర్థ్యం ఉంది. పేస్ మార్చగలిగే సామర్థ్యం ఉంది. ఇతడు ఆడే విధానం.. ఇతర స్పిన్నర్లుకు ఓ టెంప్లేట్ సెట్ చేస్తుంది. పోటీ పడి మరీ ఎలా విజయం సాధించొచ్చో అతడు చూపించగలడు. మంచి బ్యాటింగ్ పిచ్‌లపై కూడా అతడు మంచి ప్రదర్శన చేశాడు,” అని వెట్టోరీ పేర్కొన్నాడు.ఏప్రిల్ 6న గుజరాత్ టైటాన్ వర్సెస్ హైదరాబాద్ జట్టు మధ్య జరిగిన మ్యాచులో కిశోర్.. నితీశ్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్ వికెట్లు తీశాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 24 పరుగులే ఇచ్చాడు. దీని గురించి వెట్టోరీ మాట్లాడుతూ.. “అతడు హైదరాబాద్ కు వచ్చి మా జట్టుపై అద్భుతంగా, అసాధారమైన బౌలింగ్ చేశాడు. అతడు అద్భుతంగా రాణిస్తున్నాడని నేను అనుకుంటున్నాను.” అని వెట్టోరి అన్నాడు. కాగా, వేలంలో గుజరాత్ టైటాన్స్.. రైట్ టు మ్యాచ్ కార్డ్ ఉపయోగించి కిశోర్ ను రూ.2 కోట్లకు దక్కించుకుంది.

.......

# ఐపీఎల్‌లో 300 పరుగులు సాధించవచ్చు

## కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్ రింకూ సింగ్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 44వ మ్యాచ్‌కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ డాషింగ్ బ్యాటర్ రింకూ సింగ్ ఓ కీలక ప్రకటన చేశాడు. ఐపీఎల్‌లో 300 పరుగులు సాధించవచ్చని ఈ స్టార్ ఆటగాడు చెప్పుకొచ్చాడు. ఇది కాకుండా రింకూ సింగ్ తన బ్యాటింగ్ స్థానం గురించి కూడా వెల్లడించాడు. జియో హాట్‌స్టార్‌తో జరిగిన ప్రత్యేక సంభాషణలో జెన్ బోల్డ్ స్టార్ రింకూ సింగ్ ఫినిషర్‌గా తన పాత్ర గురించి మాట్లాడాడు. రింకూ సింగ్ ఎంఎస్ ధోని నుంచి నేర్చుకున్న దాని గురించి కూడా చెప్పుకొచ్చాడు.తాను సాధారణంగా 5 లేదా 6వ స్థానంలో బ్యాటింగ్ చేస్తానని చెప్పాడు. దానికి అలవాటుపడినట్లు రింకూ సింగ్ చెప్పుకొచ్చాడు. తాను ఫిట్‌నెస్‌పై చాలా శ్రద్ధ చూపుతానని తెలిపాడు. ఎందుకంటే ఐపీఎల్‌లో 14 మ్యాచ్ లు ఉన్నాయని.. ఈ క్రమంలోని శరీరాన్ని కాపాడుకోవడం, బాగా కోలుకోవడం తన బాధ్యత అని పేర్కొన్నాడు. మహీ భాయ్ తో తరచుగా మాట్లాడుతుంటానని.. ధోని ప్రశాంతంగా ఉండి మ్యాచ్ పరిస్థితికి అనుగుణంగా ఆడమని చెబుతాడన్నాడు. ఆండ్రీ రస్సెల్ వంటి సీనియర్ ఆటగాళ్ల నుంచి నేర్చుకోవడం ద్వారా బ్యాటర్ గా తాను ఎలా అభివృద్ధి చెందుతున్నానో కూడా రింకూ సింగ్ చెప్పుకొచ్చాడు. రింకూ సింగ్ జట్టు 300 పరుగుల మార్కును దాటే అవకాశాలు కూడా ఉన్నాయని అన్నాడు. ఐపీఎల్ ఎలా అభివృద్ధి చెందిందో చెప్పడానికి గత విజయవంతమైన ఛేజింగ్‌లను రుజువుగా పేర్కొన్నాడు. ఐపీఎల్‌లో ఆడటం మొదలుపెట్టినప్పటి నుంచి రస్సెల్ ను చూసి నేర్చుకుంటున్నానని.. అతడిని దగ్గరగా గమనిస్తానని చెప్పాడు. ముఖ్యంగా చివరి ఓవర్లో రస్సెల్ ఎలా బ్యాటింగ్ చేస్తాడో, శక్తిని ఉత్పత్తి చేయడానికి తన శరీరాన్ని ఎలా ఉపయోగిస్తాడో చూసి నేర్చుకున్నానని చెప్పాడు. ఐపీఎల్ 300 పరుగులు కూడా సాధ్యమయ్యే స్థాయికి చేరుకుందన్నాడు. గత ఏడాది పంజాబ్ 262 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిందని చెప్పాడు. ఈ సీజన్‌లో అన్ని జట్లు బలంగా ఉన్నాయని.. ఎవరైనా 300 పరుగులు చేరుకోవచ్చని చెప్పాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో భాగంగా 44వ మ్యాచ్ లో కేకేఆర్ పంజాబ్ కింగ్స్ తో తలపడుతోంది. ఈ రోజు(ఏప్రిల్ 26) కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్ ఇప్పటివరకు గొప్ప ఫామ్ లో ఉంది. అదే సమయంలో అజింక్య రహానే కెప్టెన్సీలోని కేకేఆర్ గత కొన్ని మ్యాచ్‌లలో ఓటమిని చవిచూసింది.

# ముంబై జైత్రయాత్ర

## వరుసగా ఐదో విజయం

## సూర్య, రికెల్టన్ అర్ధ శతకాలు

## 54 పరుగులతో లఖ్‌నవూ చిత్తు

## బుమ్రాకు 4 వికెట్లు



ముంబై: జోరుమీదున్న ముంబై ఇండియన్స్ వరుసగా ఐదో విజయంతో ప్లేఆఫ్స్ దిశగా దూసుకెళ్తోంది. ర్యాన్ రికెల్టన్ (32 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 58), సూర్యకుమార్ (28 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 54) హాఫ్ సెంచరీలతోపాటు బుమ్రా (4/22) నిప్పులు చెరగడంతో.. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ముంబై 54 పరుగులతో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌ను మట్టికరిపించింది. తొలుత ముంబై 20 ఓవర్లలో 215/7 స్కోరు చేసింది. మయాంక్, అవేశ్ చెరో 2 వికెట్లు తీశారు. ఛేదనలో లఖ్‌నవూ ఓవర్లన్నీ ఆడి 161 పరుగులకు ఆలౌటైంది. ఆయుష్ బదోని (35), మిచెల్ మార్ష్ (34) ఫర్వాలేదనిపించారు. ట్రెంట్ బౌల్ట్ మూడు వికెట్లు దక్కించుకోగా.. ఆల్‌రౌండ్ షో చేసిన విల్ జాక్స్ (29, 2/18) ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’గా నిలిచాడు.

పెవిలియన్‌కు క్యూ: ముంబై పేసర్లు బుమ్రా, బౌల్ట్ వికెట్ల వేటలో పోటీపడడంతో.. లఖ్‌నవూ బ్యాటింగ్ పేకమేడను తలపించింది. రెండో వికెట్‌కు పూరన్ (27)తో కలిసి 42 రన్స్ జోడించిన మార్ష్.. బదోనితో నాలుగో వికెట్‌కు 46 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశాడు. అయితే, పూరన్, కెప్టెన్ రిషభ్ పంత్ (4)ను జాక్స్ ఒకే ఓవర్‌లో అవుట్ చేసి ఝలక్ ఇచ్చాడు. కాగా, ఓపెనర్ మార్‌క్రమ్ (9)ను స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేర్చిన బుమ్రా.. 16వ ఓవర్‌లో మిల్లర్ (24), సమద్ (2), బిష్ణోయ్ (13) వికెట్లతో ప్రత్యర్థి వెన్నువిరిచాడు. మార్ష్, బదోనితోపాటు దిగ్వేష్ (1)ను అవు ట్ చేసిన బౌల్ట్.. లఖ్‌నవూ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

చెలరేగిన సూర్య: రికెల్టన్, సూర్య అర్ధ శతకాలతో.. ముంబై భారీ స్కోరు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబైకి ఓపెనర్లు రికెల్టన్, రోహిత్ శు భారంభం అందించారు. ఫోర్‌తో ఖాతా తెరిచిన ఓపెనర్ రికెల్టన్.. రెండో ఓవర్‌లో ప్రిన్స్ బౌలింగ్‌లో 6,4,4తో చెలరేగాడు. అయితే, గాయం నుంచి పునరాగమనం చేసిన పేసర్ మయాంక్ వేసిన మూడో ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లు బాదిన మరో ఓపెనర్ రోహిత్ (12).. అదే ఓవర్‌లో స్లో బంతికి బోల్తాపడ్డాడు. దీంతో తొలి వికెట్‌కు 33 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అనంతరం క్రీజులోకి వచ్చిన విల్ జాక్స్ (29) కూడా రికెల్టన్‌తో పోటీపడి మరీ షాట్లు ఆడారు. ఆరో ఓవర్‌లో రికెల్టన్ 6,4,6తో 19 పరుగులు రాబట్టడంతో.. పవర్‌ప్లేను ముంబై 66/1తో మెరుగ్గా ముగించింది. అయితే, ఫిఫ్టీ పూర్తి చేసుకొన్న రికెల్టన్‌ను ప్రిన్స్ బౌల్డ్ చేసినా.. రెండో వికెట్‌కు 55 పరుగులు సమకూరాయి. ఈ దశలో క్రీజులోకి వచ్చిన సూర్య.. చిన్నచిన్న భాగస్వామ్యాలతో జట్టుకు మెరుగైన స్కోరు అందించాడు. జాక్స్‌ను ప్రిన్స్ బౌల్డ్ చేయగా.. తిలక్ వర్మ (6)ను బిష్ణోయ్, హార్దిక్ పాండ్యా (5)ను మయాంక్ వెనక్కిపంపారు. మరోవైపు అవేశ్ బౌలింగ్‌లో సిక్స్‌తో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొన్న సూర్య.. ఆ తర్వాతి బంతికి అవుటయ్యాడు. చివరి ఓవర్లలో నమన్ ధిర్ (25 నాటౌట్), బోష్ (20) వేగంగా ఆడడంతో.. ముంబై స్కోరు 200 మార్క్ దాటింది

# రెండో స్థానంలో ప్రజ్ఞానంద



వార్సా: గ్రాండ్ చెస్ టూర్ పోలెండ్ అంచె..ర్యాపిడ్ రౌండ్‌లో భాగంగా తొలిరోజు మూడు రౌండ్లు ముగిసే సరికే భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద (4) సంయు క్తంగా రెండో స్థానంలో నిలిచాడు. మొత్తం 10 మంది తలపడుతున్న ఈ టోర్నీలో శనివారం తొలి రౌండ్‌లో లగ్రావ్‌పై, రెండో గేమ్‌లో సహచరుడు అరవింద్ చిదంబరంపై గెలిచిన ప్రజ్ఞానంద..మూడో రౌండ్‌లో డానియల్ చేతిలో ఓడాడు. అరవింద్ చిదంబరం (3) సంయుక్తంగా నాలుగో స్థానంలో ఉన్నాడు.

# కొందరితో బంధానికి నిర్వచనం ఉండదు

**• సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర**

కొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు.ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు- నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు-ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని






# హిట్-3 పెద్దలకు మాత్రమే

నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సినిమా హిట్ 3. విడుదలకు సిద్దంగా ఉంది. యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నానిని ఇప్పటి వరకు చూడని కొత్త యాంగిల్‌లో చూడబోతున్నాం. ఆ మధ్య రిలీజ్ అయిన టీజర్ తో ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ చుస్తే ఈసారి వైలెన్స్‌కే వణుకు పుట్టించేలా ఉన్నాడు నాని. దసరా, సరిపోదా శనివారం లాంటి మాస్ సినిమాలు చేసినప్పటికీ హిట్ 3తో ఊహించని ఊచకోతకు రెడీ అవుతున్నాడు నాని. కాగా హిట్ 3 వరల్డ్ వైడ్ గా మే 1న రిలీజ్ కానుంది. రిలీజ్ కు వారం మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు మేకర్స్. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న హిట్ 3 కు సెన్సార్ సభ్యులు ఎ సర్టిఫికెట్ అందించారు. సినిమాలో హింస, రక్తపాతం, వైలెన్స్ ఎక్కువగా ఉందని 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసారు. 13 సంవత్సరాల కంటే తక్కవ వయసు ఉన్న వారికి అనుమతి లేదని చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని సూచించింది. నాని స్వయంగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా కావడంతో ప్రమోషన్స్ ను భారీ ఎత్తున జెట్ స్పీడ్ లో చేస్తున్నాడు నాని. ఈ హిట్ సిరీస్ లోని తొలి రెండు బాగాలు హిట్ కావడంతో పాటు- నేచురల్ స్టార్ మోస్ట్ వాయిలెంట్ గా కనిపిస్తుండడం సినిమాకు గ్రాండ్ ఓపెనింగ్ తీసుకువచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టు-కున్నారు. మరి అంచనాలు హిట్ 3 ఏ మాత్రం అందుకుంటదో మరోక వారం రోజుల్లో తెలుస్తుంది.




# మరోమారు రజనీ సార్‌తో ఫహాద్ స్క్రీన్ షేర్

మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు- తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెరట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మో హన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# సారంగపాణి జాతకం బాగుంది !

యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుంబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయని అంటున్నారు. సారంగపాణి (ప్రియదర్శి) హ్యుందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్లుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది. ఇద్దరికీ వివాహం కూడా నిశ్చయమవుతుంది. ఇంతలో ఓ రోజు పబ్‌లో హస్త సాముద్రికుడైన జిగేశ్వరానంద (అవసరాల శ్రీనివాస్)ని కలుస్తాడు సారంగ. చేయి చూసి భవిష్యత్తులో ఓ మర్డర్ చేస్తావని చెబుతాడు. అసలే జాతకాల్ని అతిగా నమ్మే సారంగ... మర్డర్ భయంతో తన పెళ్లిని వాయిదా వేసుకుంటాడు. జాతకంలో ఎలాగూ ఓ మర్డర్ చేస్తానని ఉంది




కాబట్టి... పెళ్లికి ముందే ఆ పనిని పూర్తి చేస్తే తర్వాత తన వైవాహిక జీవితానికి ఏ సమస్యలు రావు కదాని ఓ నిర్ణయానికొస్తాడు. తన చిన్ననాటి మిత్రుడు, తనతోపాటే పనిచేసే చందు (వెన్నెల కిశోర్)తో కలిసి మర్డర్‌కి వ్యూహం పన్నుతారు. వీళ్లు హత్య చేయాలనుకున్న అహోబిల రావు (తనికెళ్ళ భరణి) ఎవరు? అతన్ని హత్య చేశారా లేదా? తదితర విషయాలు సినిమా కథలో భాగంగా వచ్చేవి. కథతో నవ్వించే సినిమాలు తెలుగులో వచ్చి చాలా కాలమైంది. కామెడీ అంటే లాజిక్ లేని సన్నివేశాలు, ద్వంద్వార్థాలతో కూడిన సంభాషణలేనేమో.. అలా కాకుండా ప్రేక్షకుల్ని నవ్వించడం కష్టమేమో అన్నట్టుగా ఈ మధ్య సినిమాలు వస్తున్నాయి. అందుకు భిన్నంగా కథ నుంచే స్వచ్ఛమైన వినోదం పుట్టించే ప్రయత్నం చేశారు. ఇందులోనూ క్రేజీగా వ్యవహరించే పాత్రలు, సిల్లీగా అనిపించే సన్నివేశాలు ఉన్నా అవన్నీ కథలో భాగంగానే వస్తుంటాయి. అతిగా నమ్మడంతో ఎన్ని అనర్థాలో చెప్పే ఈ కథకి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మార్క్ రచన ప్రధానబలం. నేపథ్యం కొత్తదేమీ కాకపోయినా, కథ, కథనాలు ఊహకందినా సినిమాలో హాస్యంపాళ్లు మాత్రం ఎక్కడా తగ్గవు. శ్రీనివాస్ అవసరాల రాకతో సినిమా గమనం మారిపోతుంది. జాతకంలో ఉన్న మర్డర్‌ని పెళ్లికి ముందే చేయాలని ప్రియదర్శి, వెన్నెల కిశోర్ ఓ నిర్ణయానికి వచ్చే సన్నివేశాల నుంచి థియేటర్‌లో అసలు సిసలు సందడి మొదలవుతుంది. అక్కడి నుంచి వీళ్లు హత్య చేసేందుకు ఎంచుకునే వ్యక్తులు, అక్కడ వ్యూహాల్ని అమలు చేసేందుకు పడే పాట్లు-, ఆ సందర్భంలో పండే హాస్యం సినిమాకి హైలైట్. ముఖ్యంగా బామ్మ ఎపిసోడ్ ఆకట్టుకుంటుంది. ద్వితీయార్ధంలో హీరోహీరోయిన్ల మధ్య దూరం పెంచి, ఆ నేపథ్యంలో సంఘర్షణని ఆవిష్కరిస్తారేమో అని ఆశించగా, దర్శకుడు మళ్లీ కామెడీ కోణంలోనే కథని మలుపు తిప్పాడు. ప్రియదర్శి, వెన్నెల కిశోర్‌కి వైవా హర్షతోపాటు- మరికొన్ని కొత్త పాత్రలు తోడవడంతో మరిన్ని నవ్వులు పండుతాయి. కథ విశాఖపట్నంలోని హోటల్‌కి చేరాక సన్నివేశాలన్నీ అక్కడక్కడే తిరుగుతుంటాయి. పాత్రలన్నిం టినీ ఒక చోటకి చేర్చి నవ్వులు రాబట్టడం, కథని ముగించిన తీరు బాగుంది. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలుగుదనానికి పెద్దపీట వేస్తారు. ఇందులో అచ్చ తెలుగు సంభాషణలు, ప్రాసలు, పదప్రయోగాలు చాలానే ఉన్నాయి. అదే సమయంలో ఆంగ్ల సంభాషణలు కూడా ఎక్కువగా వినిపిస్తాయి. కొన్నైతే సోషల్ మీడియాని బాగా అనుసరించేవాళ్లకి మాత్రమే అర్థమయ్యేలా ఉంటాయి. ఎక్కడా అసభ్యకరమైన సన్నివేశాలు ఉండవు.

# సూర్యతో మరోమారు జతకట్టబోతున్న కీర్తి

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు-న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ- నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోందిసార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.



# అల్లు అర్జున్- అట్లీ మూవీలో హీరోయిన్ ఫిక్స్.. భలే ఛాన్స్ కొట్టేసిందిగా..!



అల్లు అర్జున్ సినిమాలంటే జనాలలో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బన్నీ నటించిన పుష్ప2 చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్ కొట్టింది. ఈ చిత్రం ఏకంగా రూ.1800కోట్లు వసూలు చేసింది. దాదాపు -బాహుబలి 2- రికార్డులను బ్రేక్ చేసింది. క్రియేటివ్ జీనియస్ సుకుమార్‌తో కలిసి సంచలనాలకి తెర లేపిన బన్నీ ఇప్పుడు మరో భారీ సినిమాతో రాబోతున్నారు. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సైన్స్ ఫిక్షన్‌గా, ఇండియాలో ఇప్పటి వరకు రాని జోనర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. మూవీకి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి.ఇటీవల ముంబై బాంద్రాలోని మోహబూబా స్థుడియోస్ లో అల్లు అర్జున్ లుక్ టెస్ట్, కాన్సెప్ట్ ఫొటో షూట్ జరిగినట్లు సమాచారం. బన్నీ పాత్ర కోసం డైరెక్టర్ అట్లీ డిఫరెంట్ లుక్స్ ట్రై చేస్తున్నట్టు తెలుస్తుంది. రగ్గడ్ నుంచి స్టైలిష్ వరకు ఇలా చాలా ట్రై చేసిన అట్లీ చిత్రంలో అల్లు అర్జున్ ని ఓ భిన్నమైన ఇమేజ్ తో పరిచయం చేయాలని అనుకుంటున్నారట అట్లీ. అంతా అనుకున్నట్లు జరిగితే జూన్ చివరి వరకు చిత్రీకరణ ప్రారంభం కానుందని తెలుస్తుంది. సినిమా తారాగణానికి సంబంధించిన విషయాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్ తో ఈ మూవీని నిర్మిస్తోంది. ఇందులో కథానాయికగా మృణాల్ ఠాకూర్‌ని పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది.








# క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి కబర్థి









**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 27: (రిపబ్లిక్ న్యూస్)**
క్రీడాకారులు కొత్తగా నిర్మించిన రాయల స్పోర్ట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి కబర్థి పేర్కొన్నారు..ఆదివారం మిలిటరీ కాలనీ సమీపంలో రాయల స్పోర్ట్స్ క ను జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి కబర్థి, తెలంగాణ రాష్ట్రం లోని మేడ్చల్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీదేవి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రారంభించారు..ఈ సందర్భంగా జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి మాట్లాడుతూ రాయల స్పోర్ట్స్ ను కర్నూలు లో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాయల స్పోర్ట్స్ ను రాయల్ గా నడిపించాలని, జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు దీనిని సద్వినియో%స్త్రంఎ% చేసుకావాలన్నారు. క్రీడాకారులు నైపుణ్యాన్ని పెంచుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ ఆటలో బాగా రాణించి కర్నూలు జిల్లాకు మంచి పేరు తేవాలని జడ్జి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పై.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు రాయల స్పోర్ట్స్ క్రికెట్ గ్రౌండ్ ను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులు ఈ స్టేడియం ను వినియోగించుకొని, మంచి నైపుణ్యం సాధించి, క్రికెట్లో రాణించాలన్నారు. ఈ కాంప్లెక్స్ , స్విమ్మింగ్ పూల్ కూడా నిర్మించి, ఒక స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా తయారవ్వడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రక్కనే ఉన్న ఈ స్థలం దాదాపుగా ఐదు ఎకరాల 50 సెంట్లు భూమిని ఎంసి బీచ్పల్లి సోదరులు మరియు వారి కుటుంబ సభ్యులు ,తెలంగాణ రాష్ట్రం లోని మేడ్చల్, జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీదేవి ఈ స్థలాన్ని రాయల స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు, ఈ కాంప్లెక్స్ ను కర్నూలు జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఈ రాయల స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం వలన క్రికెట్ క్రీడాకారులకు మంచి అవకాశం అని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ గేమ్స్ నందు మంచి నైపుణ్యం సంపాదించుకోవాలని ఎస్పీ క్రీడాకారులకు సూచించారు.





### ఉత్సాహంగా క్రికెట్ ఆడిన కలెక్టర్, ఎస్పీ

రాయల స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన అనంతరం, కలెక్టర్, ఎస్పీ క్రికెట్ ఆడారు. ఇరు జట్లకు నాయకత్వం వహించి ఉత్సాహంగా క్రికెట్ ఆడి యువతలో స్ఫూర్తి నింపారు.. క్రికెట్ క్రీడాకారులను ఉత్సాహపరిచారు.



ఈ కార్యక్రమంలో కర్నూల్ ఆర్డిఓ సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు,డిఎస్ డివో భూపతి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, లాయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు

**నంద్యాల, ఏప్రిల్ 27( రిపబ్లిక్ న్యూస్):::** పట్టణంలోని గ్రంథాలయంలో ఈనెల 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహించబడునని గ్రంథాలయాధికారిణి ఎస్.రాధా భాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు శిక్షణా శిబిరాలు ఉంటాయని, ఉదయం 8 గంటల నుంచి 8.30 గంటల వరకు కథ వినడం, 8.30 నుంచి 10 గంటల వరకు పుస్తకాలు చదవడం/కథలు చెప్పడం, 10 గంటల నుంచి 10.10 గంటల వరకు విరామం ఉంటుందన్నారు. 10.10 నుంచి 10.30 వరకు పుస్తక సమీక్ష, 10.30 నుంచి 11 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లీష్/డ్రాయింగ్/పెయింటింగ్/పేపర్ క్రాఫ్ట్/ జనరల్ నాలెడ్జ్ పైన అవగాహన వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఈ సదవకాశాన్ని చిన్నారులు తల్లితండ్రుల ప్రోత్సాహంతో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాగల 4,5 రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 27: (రిపబ్లిక్ న్యూస్)**
వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాగల 4,5 రోజుల్లో జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు..ఉరుములతో కూడిన వర్షం కురిసే సమయంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద, బహిరంగ ప్రదేశాలలో ఉండకూడదని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పని చేసేవారు, రైతులు, పశువుల కాపరులు, గొర్రెల కాపరులు సురక్షిత భవనాల్లోకి వెళ్లాలని కలెక్టర్ సూచించారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.




# డాక్టర్ రవికృష్ణ ను సత్కరించిన నంద్యాల ఐఎంఏ

## -డాక్టర్ రవి కృష్ణ సాంస్కృతిక, సామాజిక సేవలు ప్రశంసనీయం.: నంద్యాల వైద్యులు

## - నంద్యాలకు గర్వకారణం డాక్టర్ రవి కృష్ణ: ఐఎంఏ, నంద్యాల

**నంద్యాల ఏప్రిల్ 27( రిపబ్లిక్ న్యూస్) :**
ఏప్రిల్ 16వ తేదీ, సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం 177 వ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో నిర్వహించిన తెలుగు నాటక రంగ దినోత్సవంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల లక్ష రూపాయల నగదు పురస్కారం, ప్రశంసాపత్రం అందుకున్న డాక్టర్ రవి కృష్ణను ఐఎంఏ, నంద్యాల తరపున పలువురు వైద్యులు శాలువలు, పూలమాలలు,జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ డాక్టర్ రవి కృష్ణ దర్శకత్వంలో కళారాధన సంస్థ ద్వారా సామాజిక చైతన్యం కలిగించే సాంఘిక నాటకాలు , పద్య పౌరాణిక నాటకాలు, బాలలలో సామాజిక స్పృహ పెంచడానికి బాలల నాటికలు అనేకం రూపొందించి రాష్ట్ర ప్రభుత్వ నంది నాటకోత్సవాలలో, రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో వందలాది ప్రదర్శనలు చేసి నంద్యాల కళావైభవాన్ని రాష్ట్ర,దేశ వ్యాప్తంగా తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. నంద్యాలకు దాదాపు 20 నంది




కందుకూరి రాష్ట్రస్థాయి రంగస్థల పురస్కార గ్రహీత డాక్టర్ రవి కృష్ణ ను సత్కరిస్తున్న ఐఎంఏ నంద్యాల వైద్యులు.

బహుమతులు తీసుకురావడం జరిగిందన్నారు. 2017లో ఉగాది పురస్కారం, 2018లో కళా రత్న హంస పురస్కారం అందుకున్న డాక్టర్ రవి కృష్ణకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కందుకూరి రంగస్థల రాష్ట్ర స్థాయి పురస్కారం అందించడం నంద్యాలకు గర్వకారణం అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ కళారాధన సంస్థ 2000 సంవత్సరంలో ప్రారంభించబడిందని, 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని, రజతోత్సవ వేడుకల్ని సంవత్సరం పొడవునా నిర్వహించదలచామని తెలిపారు. కళారాధన కార్యక్రమాలకు గత పాతిక సంవత్సరాలుగా నంద్యాల వైద్యులు అందించిన సహకారం మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ వసుధారాణి, డాక్టర్ పనిల్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ బచ్చు సత్యనారాయణ, డాక్టర్ ఓబులరెడ్డి,డాక్టర్ నాగమణి, అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com